

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 16 • పేజీలు : 12 • బుధవారం 16 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur| Ongole| Nellore Tirupati

## ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదిరింపు

- అత్యవసరంగా కెనడాకు మళ్లించిన సిబ్బంది



**న్యూఢిల్లీ,అక్టోబరు 15 :** దేశీయంగా నడిచే, విదేశాలకు వెళ్లే పలు విమానాలకు బాంబు బెదిరింపులు హెచ్చరికలు రావడం కలకలం సృష్టిస్తోంది. తాజాగా దిల్లీ నుంచి షికాగో వెళ్తున్న ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా కెనడాకు మళ్లించినట్లు మిగతా 7లో

## ఏఐపై అతిగా ఆధారపడొద్దు

- రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్



**న్యూఢిల్లీ,అక్టోబరు 15 :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), మెషిన్ లెర్నింగ్ వంటి టెక్నాలజీలతో ప్రయోజనాలు పొందాలే తప్ప వాటిపై అతిగా ఆధారపడరాదని రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ సూచించారు. ఈ సాంకేతికతలతో ఆర్థిక సంస్థలకు కొత్త వ్యాపార అవకాశాలు అందుబాటులోకి మిగతా 7లో

## ఎన్నికల్లో ఉచిత హామీలు..

- ఎన్నికల్లో ఉచిత హామీలపై కేంద్రానికి,ఈసికి నోటీసులు



**న్యూఢిల్లీ,అక్టోబర్ 15 :** ఎన్నికల సమయంలో ఇచ్చే ఉచిత హామీలపై సుప్రీంకోర్టు కేంద్రానికి, ఎన్నికల కమిషన్ (ఇసి)కి నోటీసులిచ్చింది. బెంగళూరు వాసి శశాంక్ జె.శ్రీధరా దాఖలు చేసిన తాజా పిటిషన్‌పై సిజెఐ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి. మిగతా 7లో

- ◆ భారత్‌లోని డేటా మొత్తం డేటా భద్రంగానే ఉంటుంది
- ◆ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోదీ
- ◆ ఏఐ సాంకేతికతను మన దేశం అందిపుచ్చుకోవాలి..?
- ◆ ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధన
- ◆ స్పామ్ కాల్స్ నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి..
- ◆ మెషిన్ లెర్నింగ్ డేటాసెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉండాలి
- ◆ డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించాలి..



# ఆత్మనిర్భర్‌లో భాగంగా.. డేటా సెంటర్లు

**న్యూఢిల్లీ, అక్టోబరు 15 :** నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ మిగతా 7లో

# పల్లెల్లో మళ్లీ వెలుగులు

- ◆ పవన్‌ను అభినందించిన సిఎం చంద్రబాబు
- ◆ పల్లె పండుగ కార్యక్రమంతోనే గ్రామాభివృద్ధి
- ◆ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు వేగవంతం
- ◆ విజయవంతంగా 'పల్లె పండుగ' కార్యక్రమం
- ◆ రూ.4,500 కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు
- ◆ రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో కార్యక్రమాలు
- ◆ గ్రామాల్లో సంతోషం నింపేందుకు కృషి చేస్తాం..
- ◆ అన్ని హామీలకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది..






**అమరావతి,అక్టోబరు 15(ఆంధ్రపత్రిక):** గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశించిన 'పల్లె పండుగ' కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం ఆనందం కలిగిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో మిగతా 7లో

## నటి జెత్వానీ కేసు..



- ◆ నటి జెత్వానీ కేసులో పోలీసుల ముందస్తు బెయిల్
- ◆ పోలీసుల ముందస్తు బెయిల్‌పై హైకోర్టులో విచారణ
- ◆ తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా...

**అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** ముంబై నటి జెత్వానీ కేసులో పోలీసు అధికారుల ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. కేసును తాజాగా సీఐడీకి అప్పగించారని,కౌంటర్లు వేసేందుకు సమయం ఇవ్వాలని కోర్టును మిగతా 7లో

## ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా



- ◆ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఎఎస్‌లకు ప్రశ్న?
- ◆ ఎపికి వెళ్లాల్సిందే.. ఐఏఎస్‌లకు క్యాట్ ఆదేశం
- ◆ ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు

**న్యూఢిల్లీ,అక్టోబరు 15 :** ఎపిలో ప్రజలకు సేవ చేసేందుకు ఉన్న ఇబ్బంది ఏమిటని ఐఎఎస్ అధికారులను క్యాట్ ప్రశ్నించినట్లు మిగతా 7లో




## నేడు ఎపి కేబినెట్ సమావేశం

- చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించే అవకాశం -

3 ఉచిత సిలిండర్ల పథకంపై గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్

**అమరావతి,అక్టోబర్ 15 (ఆంధ్రప్రత్రిక):** ఏపీ సచివాలయంలో నేడు అక్టోబర్ 16 ఉదయం 11 గంటలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. కీలకమైన ప్రతిపాదనలపై రాష్ట్ర మంత్రివర్గం చర్చించనున్నట్లు తెలిసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో మిగతా 7లో

## కల్తీ నెయ్యి వ్యవహారం..



- తిరుమల లడ్డూ విచారణలో జోక్యం చేసుకోం...
- ఎపి డీజీపీ ద్వారకా తిరుమలరావు

**అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రప్రత్రిక):** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్రం చేపట్టే స్వతంత్ర విచారణలో మిగతా 7లో

## ఎపిని గాడిలో పెడతాం..

- ◆ లిక్కర్ పాలసీపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదు..
- ◆ లిక్కర్‌లో 40 వేలకోట్లు దోచుకున్న జగన్
- ◆ 2027 కల్లా పోలవరం పూర్తి చేస్తాం..
- ◆ మంత్రి అచ్చెన్నాయుడు



**రాజమండ్రి,అక్టోబరు 15 (ఆంధ్రప్రత్రిక):** లిక్కర్ పాలసీపై మాట్లాడే అర్హత జగన్‌కు లేదని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.మద్యం మిగతా 7లో

## అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం కేసు..




- ◆ 48 గంటల్లోనే కేసును ఛేదించిన పోలీసులు
- ◆ మహిళలు,చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం
- ◆ అత్యాచారాలకు,దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- ◆ నిందితులకు వేగంగా శిక్ష పడాలని ఆదేశాలు జారీ
- ◆ నిందితులను అరెస్ట్ చేసినట్లు హోంమంత్రి ప్రకటన

**అమరావతి,అక్టోబర్ 15 (ఆంధ్రప్రత్రిక):** రాష్ట్రంలో మహిళలు, చిన్నారుల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతని స్పష్టం చేశారు.. అత్యాచారాలకు, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఏ మాత్రం వెనుకాడే ప్రసక్తే లేదని రాష్ట్ర హోం, విపత్తుల మిగతా 7లో



## ఎపిలో మద్యం పాలసీ ఖరారు

- ◆ నేటి నుంచే కొత్త పాలసీ అమలు
- ◆ డిజిటల్ పేమెంట్లకు అనుమతి
- ◆ మందుబాబులకు ప్రభుత్వం 'సెస్' షాక్
- ◆ మద్యం బ్యాండెడ్ రేట్లపై సెస్ విధించేలా ఉత్తర్వులు జారీ

**అమరావతి,అక్టోబరు 15 (ఆంధ్రప్రత్రిక):** ఆంధ్రప్రదేశ్‌లో మందుబాబులకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. మద్యంపై మిగతా 7లో

## మహారాష్ట్ర,జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

- ◆ మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్
- ◆ జార్ఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు
- ◆ రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు..
- ◆ ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉపఎన్నిక
- ◆ అక్టోబర్ 22న వెలువడునున్న గెజిట్ నోటిఫికేషన్..
- ◆ కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ వెల్లడి




**న్యూఢిల్లీ,అక్టోబరు 15 :** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# బంగారు భారతం

"కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు –పేర్లకీ పకీర్లకీ పుకార్లకీ నిబద్ధులు" అన్నాడు మహాకవి శ్రీశ్రీ. ఈ పంక్తులకు ఫక్తు ప్రతిబింబంగా వుంది నేటి సమాజం. మరీ కొన్నాళ్ల నుంచి... పిల్లలపై వస్తున్న వార్తా కథనాలు వినలేకపోతున్నాం. ముక్కుపచ్చలారని పిల్లలపై లైంగిక వేధింపులు అనే మాటలు సామాజిక రాక్షసత్వానికి, జవజీవాలు చచ్చిన మానవ నాగరిక సంస్కారానికి అద్దం పడుతున్నాయి. ఇక పిల్లల హక్కులు అన్న మాట అటకెక్కి చాలారోజులైంది. దేశంలో అక్షరాస్యత పెరుగుతున్నంతగా జ్ఞానం ప్రసరించడం లేదు, సంస్కారం ప్రవహించడం లేదు. కొత్త సమాచార సాంకేతికత పుణ్యంగా, పదేళ్లకే చూడకూడని దృశ్యాలు, వినకూడని, అనకూడని మాటలు చిన్నారులకు చేరిపోతున్నాయి. ఎక్కిరిస్తున్న పేదరికం మాటున కూలిపనులు తప్పని స్థితిలోనే పిల్లలు ఎందరో ఉన్నారు. కరెంటు వెలుగుల మధ్య కూడా బాల్యం చీకటైపోతున్నకటికి కష్టాల పర్వం యదేచ్ఛగా సాగుతునే వుంది. లోపాలు ఎక్కడున్నాయని తరచి చూస్తే? అవి ఇంటి నుంచి మొదలై బడిలో పెరిగి సమాజంలోవిస్తృత వికృత రూపాన్ని దాలుస్తున్నాయని అర్థం చేసుకోవాలి. పెంపకం ప్రథమ లోపం, పాఠశాలల వాతావరణం రెండో లోపం, చుట్టూ వున్న సమాజం ఆ పై లోపం, ప్రభుత్వాలది పై ఎత్తు లోపం. మొత్తంగా పర్యవేక్షణ శూన్యం. గారాబం మాటున కొందరు, హాస్టల్ల మధ్య స్వేచ్ఛా జీవనంతో మరికొందరు, విద్యతో పాటు బుద్ధులు చెప్పే ఉపాధ్యాయుల లేమితో ఇంకొందరు చిన్నారులుఆ యా స్థాయిల్లో చెడిపోతున్నారని మానసిక శాస్త్రవేత్తలు చేస్తున్న వ్యాఖ్యలను మనం కొట్టి పారెయ్యలేం. గణనీయంగా పెరుగుతున్న పేద–పెద్దల వ్యత్యాసం మధ్య బాలకార్మికులు లేని సమాజం ఊహించగలమా? అనే సందేహం మరింత పెరుగుతోంది. పిల్లలను ఆటలకు పాటలకు దూరం చేస్తూ, పోటీని పెంచుతూ, అభ్యాసం పేరుతో పగలు రాత్రులుతోముతూ వున్న విద్యా వ్యవస్థలో మార్పులు రావాలి. గురుశిష్య బంధాలలో పవిత్రత దూరమై చాన్నాళ్లయింది. గురుశిష్యుల మధ్య ప్రేమపెళ్లిళ్లు మొదలై కూడా చాలా కాలమైంది. గురువులను శిష్యులు, శిష్యులను గురువు చూసే చూపులు మారి ఎన్నో ఏళ్లైంది. మారుతున్న సామాజిక పోకళ్ల మధ్యఈ దుర్వ్యవస్థ నేడు పతాక స్థాయికు చేరుకుంది. విద్య అత్యంత ఖరీదైన వస్తువైంది. అది అతి పెద్ద వ్యాపారమై కూర్చుంది. నీతి శతకాలు, సామెతలు, పొడుపు కథలు, గాథలు, పురాణేతిహాసాలు చెప్పే అమ్మలు, అమ్మమ్మలు కరవైన కాలం వచ్చి చాలాకాలమైంది. ఐన్ స్టీన్ చెప్పినా, గాంధీ నెహ్రూలు చెప్పినా చెప్పింది ఒకటే అదిమనోవికాసం! అడ్డాల నాడే మంచి అలవాట్లు అలవాటు చేయమని, గొప్ప కథలు, చరిత్ర, గొప్పవాళ్ళ జీవిత చరిత్రలు చెప్పమని వారంతా కోడై కూశారు. విద్యా విధానంలో 'బిడ్డల శిక్షణ' ప్రత్యేకమైన సబ్జెక్టు. 'బిడ్డల శిక్షణ' పేరుతోమహారచయిత గుడిపాటి వెంకటాచలం మంచి పుస్తకం కూడా రాశారు. పిల్లలు ప్రకృతికి కూడా దూరమయ్యారు. సూర్యోదయం, సూర్యాస్తమయం తెలియదు. చంద్రుడు, వెన్నెల, చుక్కలు చూసే పరిస్థితులు లేనే లేవు. తెలుగు నుడికారం, జాతీయాలు అస్సలు తెలియదు. మాతృభాషకు దూరమవుతూ మేధో వికాసాన్ని దూరం చేసుకుంటున్న వాతావరణంలోనే ఎక్కువ పాళ్ళు జీవిస్తున్నారు. 12–14 ఏళ్ళ ప్రాయం వరకూ మాతృభాష/ స్థానిక భాషలో బోధన జరిగితే పిల్లలకు గ్రహణశక్తి పెరుగుతుందని తద్వారా మెదడు అత్యంత చురుకుగా పనిచేసే విధంగా ఎదుగుతుందని విద్యాశాస్త్ర నిపుణులు చెబుతున్న మాటలు వినే పరిస్థితిలో అసలు తల్లిదండ్రులే లేరు. ఆ విధంగా ప్రజల డిమాండ్ బట్టి పాఠశాల విద్యా విధానాన్ని ప్రభుత్వాలు అమలు పరుస్తున్నాయి. మాతృభాషపై మమకారాన్ని పెంచడం ఎంత ముఖ్యమో బాల్యంలో మాతృభాషలో బోధన అంతకంటే ముఖ్యం, కీలకమని ఆలోచించాల్సింది తల్లిదండ్రులు. ఇంగ్లిష్ రుద్దుడుపై ప్రభుత్వాలు నిర్ణయం తీసుకోవడం వెనకాల మొదటి తప్పు తల్లిదండ్రులదే. మార్పు ఇంటి నుంచే మొదలవ్వాలి. పిల్లల సంక్షేమం, భావ వ్యక్తీకరణ, పరస్పర అవగాహన పెరిగే విధంగా దోహదం చేసే వాతావారణాన్ని కల్పించడం ప్రభుత్వాల బాధ్యత. పర్యవేక్షణ అందరి బాధ్యత. బాలలకు ఎటువంటి హక్కులు ఉన్నాయో ఎవరికీ తెలియదు. పిల్లలకు అస్సలు తెలియదు. హక్కుల ప్రచారంలో లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ప్రతి పౌరుడికీ ప్రధానంగా ప్రాథమిక విద్య అందాలి. నిర్లక్ష్యానికి గురయ్యే పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనం కావాలంటే పేదరికం పోవాలి. శిక్షణ పేరుతో కఠినంగా శిక్షించే సంస్కృతికి పాతరెయ్యాలి. బాలల హక్కుల పరిరక్షణకుగ్రామ పంచాయతీల స్థాయి నుంచి బాధ్యతలు పెంచాలి. పిల్లలకుచుట్టూ మంచి వాతావరణం కల్పించాలి. పోషకాహారం, ఆరోగ్యం, అభివృద్ధి, విద్య, వినోదం అన్నీ అందించాలి. పిల్లల అమ్మకాలు, రవాణాను అడ్డుకోవాలి. సృజన పెంచే అలవాట్లన్నీ అందించాలి. మానసికంగా, శారీరకంగా పటుత్వం పెరిగితే? మళ్ళీ మహాకవి శ్రీశ్రీయే అన్నట్లు.. "కొంతమంది యువకులు ముందుయుగం దూతలుపావన నవజీవన నిర్మాతలు" అవుతారు. నవంబర్ 14 బాలలదినోత్సవం కూడా జరుపుకుంటున్నాం . పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం కూడా. కేవలం సంబరాలు చేసుకుంటే సరిపోదు. మహనీయులు వేసిన బంగారుబాటలో పిల్లలని నడిపిస్తేనే బంగారు భారతం నిర్మాణమవుతుంది.

# సమిష్టి నిర్ణయాలకు పాతర

మరోమారు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మొన్నటి హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో మాత్రం బిజెపి హర్యానాలో అధికారం నిలబెట్టుకుంది. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాబోతున్నాయి. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఇదే క్రమంలో జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ పట్టుదలగా ఉన్నారు. ఇలా వరుస ఎన్నికలు నిజంగానే దేశానికి మంచిది కాదు. దేశ ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వరుస ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీలకు లబ్ధి చేకూరుస్తున్నాయే తప్ప ప్రజలకు కాదు. దీనిపై ఆలోచన చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందే. ఇకపోతే ప్రధాన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా తీసుకోవడం సరికాదు. మిత్రపక్షాలతో పాటు, అఖిలపక్షంలో కూడా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ఇలా ఓ మంచి సంప్రదాయానికి మోడీ శ్రీకారం చుట్టాలి. విపక్షాల అభిప్రాయాలు కూడా స్వీకరించాలి. దేశ ఆర్థికపరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయి. ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు తరుముకు వస్తున్నాయి. అయినా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరగడం ఘనతగా చాటుకుంటున్నారు. ఇకపోతే ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించు కోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై ఆర్థిక నిపుణులు, విపక్షాలతో చర్చించాలి. దేశం కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. త్వరలోనే మరిన్ని ఎన్ని కలు రాబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలను బోల్తా కొట్టించే మాటలు తప్ప పటిష్టమైన అభివృద్ధి చర్యలు కానరావడం లేదు. పదేపదే కాంగ్రెస్‌ను ఇంకా విమర్శించడం ద్వారా మోడీ తన అసమర్థతను బయట పెట్టుకుంటున్నారు. జిఎస్టీ వాతలు వద్దు బాబోయ్ అంటున్నా మోడీ చెవికెక్కడం లేదు. జిఎస్టీ సామాన్యుల కు మరణశాసనంగా మారింది. దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే సామాన్యులు బతికి బట్టకట్టడం దుర్లభంగా మారనుంది. పెరుగుతున్న ధరలకు తోడు జిఎస్టీ భారాం అంతాఇంతా కాదు. బిజెపిని ప్రజలు నమ్మనంతగా ఇప్పుడు దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఆయన పదేళ్ల కాలంలో కార్పోరేట్ కంపెనీలు మరింత బలపడుతున్నాయి. పదేళ్ల క్రితం బిజెపి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్న దశలో ..బిజెపి అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం మరింతగా చుట్టుముట్టాయి. పదేళ్ల క్రితం అన్ని వస్తువుల ధరలు పోల్చి చూస్తే మనం ఎంతగా పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోతోంది. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మొన్నటి ఎన్నికల్లో కొద్దిమేర ప్రజలు హెచ్చరికలు చేసినా..మోడీ తిరిగి ప్రధాని కావడంతో పాతపద్ధతిలోనే ముందుకు సాగుతున్నారు. విపక్షాల వారికి కనీసం అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్ల నడుచుకున్న తీరుగానే ఇప్పుడు తన పాలనా ధోరణిని కొనసాగిస్తున్నారు. సొంత పార్టీలోనూ మోడీని ఎదరించేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు. అయితే తనకు తిరుగు లేదన్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు అవకాశం వచ్చిన సమయంలో తడాఖా చూపుతారు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. రానున్న ఎన్నికల్లో తాయిలాలు ప్రకటించే బదులు ప్రజలు ఏ రకంగా ఇబ్బందులు పడుతున్నారో గుర్తించి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. లేకుంటే నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడ కుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఇక భారతదేశ చరిత్రలో రాజకీయ స్థానం ఉండకపోవచ్చు. అంతిమంగా బిజెపిని నమ్మడం అన్నది ఇక భ్రమ కాగలదు. ఇక దిక్కు లేక మళ్లీ ప్రజలు కాంగ్రెస్‌నో లేదా ఇతర మిత్రపక్షాల కూటమికో అధికారం అప్పగిస్తారు. పప్పుముద్దగా రాహుల్‌ను అభివర్ణించినా...భారత్ జోడో యాత్రతో ప్రజల్లో కదలిక తెచ్చారు. అనూహ్యంగా ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్‌ను తీసుకుని రాగలిగారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కూర్చున్నారు. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి, వారి సమస్యలను ఆకళింపు చేసుకుని పనిచేయడం నేర్చుకోవాలి.

# కొన్ని అనుభవాలు..బాపు రమణ

ఒకనాడు నేను సెలూనుకెళ్ళాను– క్రాపు చేయించుకునేందుకు – జుట్టు పైకి ఎగదువ్వుకు వెళ్ళాను. "పాపిడి ఎటు– ఎడమా కుడా ?" అన్నాడు బార్బరు పైడితల్లి. "సెంటరు" అంటూ నా దగ్గర పత్రికలో రాబర్ట్ టెయిలర్ ఫొటో చూపించాను. ఆయనది మధ్య పాపిడి. సరేనని కటింగు మొదలు పెడుతుండగా మా బావ సడన్‌గా వచ్చాడు. "ఒరేయ్ పైడీ– వీడూ– దిస్ ఫెలో– ఈజ్ మై బ్రదరిల్లా– నా బామ్మరిది – వెధవకి సినిమా పోకిళ్ళు ఎక్కువైపోయాయి– గుండు చేసెయ్– నీ ఛార్జి కాకుండా నీకో లంక పొగాకు చుట్ట ఎగస్ట్రా ఇస్తాను – రాజమండ్రి నించి వచ్చింది. య్యింద" అని చుట్ట చేతిలో పెట్టి వెళ్ళిపోయాడు– గుమ్మందగ్గర ఆగి "గుండు వద్దులే– ఏడుస్తాడు– అంటకత్తెరేసెయ్– డబ్బులు వాడి జేబులోనే వున్నాయి" అంటూ వెళ్ళిపోయాడు... నాకు ఏడుపు తన్నుకొచ్చింది. లేవబోయాను కాని పైడితల్లి భుజాలు పట్టి అదిమాడు. కత్తెర టకటకమంటోంది. నాకు భయమేసింది. కళ్ళ మూసుక్కూర్చున్నాను– టెయిలర్ సెంటర్ పాపిడి, కోల్మన్ పల్చటి మీసం తలుచు కుంటున్నాను. కట్టింగు అయిపోయింది. అద్దం చూపించబోయాడు. క్షణం చూశానేమో – ఏడుపు రోషం చిచ్చుబుడ్డిలా ఎగజిమ్మాయి–లేచి వాడిని తోసేసి– "నేను డబ్బు లీను. మా బావిచ్చిన లంక చుట్ట కాల్చుకు ...అని పారిపోయాను. వాడు తరమలేదు– అయినా పరిగెత్తి పరిగెత్తి పూర్ణా



మార్కెట్టు దగ్గర ఆగాను– ఓ డబ్బా హొటల్లో దాక్కుని క్షవరం డబ్బులు మూడణాలతో ఇడ్లి పూరీ తినేసి సిగరెట్టు కాల్చాను– అయినా కసితీరలేదు. అక్కడినించి ఇంటికెళ్ళి "అమ్మా అమ్మమ్మా నేను చచ్చిపోయాను" అని పొలి కేకలు పెట్టి నూతిదగ్గర కూల బడి భోరున ఏడిచాను. అక్కాబావా అమ్మా అమ్మమ్మా తమ్ముడూ పక్కవాటా వాళ్ళూ అందరూ పరుగున వచ్చారు – అందరికీ అర్థమైంది. కాని ఎవ్వరూ ఏరా ఏమయిందనలేదుఅయ్యో పాపం అనలేదు – చూసి వెళ్ళిపోయారు – బావకి భయపడి. నేను ఏడ్చి ఏడ్చి అలాగే నిద్రపోయాను... ఓ గంట తర్వాత మా అమ్మమ్మ వచ్చి బాల్చీ నీళ్ళు నెత్తిన గుమ్మ రించింది. అప్పుడు లేచాను– ఆకలి భగ్గుమంది. ఆకలి అన్నాను పైకి చూసి– మా అమ్మ ఇంకో బకెట్ నీళ్ళుగుమ్మరించింది. అప్పుడు మా అక్కయ్య నెత్తికి చముర్రాసింది. "అమ్మో– వీడి తాళువ ఎంత లోతో" అంది మా అక్కయ్య. "అవునమ్మా– అదే– గుడి గోపురం అంత ఎత్తున జుట్టూ, కోనేరంత లోతున తాళువాను. ఇవాళ వాడి బావ బుర్ర చదును చేయించినందువల్ల తాళువ కన బడింది– అమ్మో గిద్దెడు నూనె తాగేసింది. అసలు ఇంత లోతు తాళువ ఉంటే చక్కరవర్తి అవుతారట" అంది అమ్మమ్మ. కుంకుడుకాయల పులుసు పోసి తలరుద్దింది. ఎప్పుడూ గొడవ చేసేవాడిని తలంటుకి– కాని ఆకలి మండుతోంది. పేచీ పెట్టిన కొద్దీ తిండి లేటవుతుందని నోరు మూసుక్కూచున్నాను. శ్రీరామరక్ష పెట్టాక మా అమ్మమ్మ నా గుండు నిమురుతూ– "వెధవ జుట్టుఇట్టే పోయి అట్టే మొలుస్తుంది – ఇదేం మీ బావ జీతమా... రారా– అన్నం తిని ఆర్బరు కెళ్ళు" అంది మా బావ గదికేసి కోరగా చూస్తూ. హార్బరు అనగానే ఒళ్ళు మండింది. అక్కడ ఇంజనీరు పది రూపాయలిచ్చి మెడ్రాసు పో పొమ్మన్నాడు– ఇపుడు బావ చేయించిన క్షవరంతో మెడ్రాసు రా రమ్మంటోంది – టైము పన్నెండు అయింది. హార్బరు డ్యూటీ రెండింటికి. మెడ్రాసు మెయిలు ఒంటిగంటన్నరకి... నాకన్నం పెట్టాక అమ్మావాళ్ళూ భోజనాలు చేస్తున్నారు.

**సేనాధిపత్యం రమేష్**

# అరచేతిలో స్వర్గం..మారని సామాన్యుడి బతుకు చిత్రం



దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడంలో ప్రధాని మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందా.. దానికి ఔననే సమాధానం వస్తోంది... దీనికి ఇటీవల పెరిగిపోతున్న ధరలు, జరుగుతున్న ప్రమాదాలు, ప్రజా వ్యతిరేక విధానాలే కారణంగా కనిపిస్తోంది. దేశాన్ని ఇతర ప్రపంచ దేశాలతో సమానంగా అభివృద్ధి చేస్తామని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం, ముందు సామాన్య మానవుడు బతికి బట్ట కడుతున్నాడో లేదో చూడాలని ప్రతిపక్షాలతో పాటు పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. అసలు మోడీ ప్రధానిగా ఎన్నికయిన నాటి నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది, ఆయన చేసే ఆర్థిక విధానాలు సామాన్యుడి నడ్డి విరిచేలా, బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాసేలా పరిణమించాయి. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరిస్తుందని చంకలు గుద్దుకుంటున్న పాలకులు వాస్తవాలను మరచి ప్రసంగాలు చేస్తున్నారు . మన దేశంలో ఇప్పటికీ 11 శాతం జనాభా నిరుపేదలే. కడు పేదరికాన్ని అనుభవిస్తున్న సుమారు 19 కోట్ల మంది రాత్రిళ్లు ఖాళీ కడుపులతోనే పడుకుంటున్నారు. ప్రపంచ బ్యాంకు నివేదికలు ఈ కఠోర వాస్తవాన్ని స్పష్టం చేస్తున్నాయి. 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం.. 125 దేశాల జాబితాలో భారత్ 111వ స్థానంలో నిలిచింది. అయితే దీన్ని కేంద్ర మంత్రులు దానిని విమర్శించారు. సర్వే ప్రామాణికతను ప్రశ్నించారు. అదే సమయంలో నీతి ఆయోగ్ విడుదల చేసిన సర్వేలో మోదీ హయాంలో 24.8 కోట్ల మంది భారతీయులు పేదరికం నుంచి బయటపడ్డారని పేర్కొన్నారు. అంతర్జాతీయ సంస్థలు విడుదల చేసే సర్వేల ప్రామాణికతను ప్రశ్నించే కేంద్రం దీన్నిమాత్రం సమర్థించుకుంది. దీంతో ఈ సర్వే ప్రామాణికత ఏమిటన్నది ప్రతి పక్షాల ప్రశ్న. వాస్తవానికి రాజకీయాల అవసరాలకు అనుగుణంగా జీడీపీ లెక్కలు మారుతుంటాయనే విషయం చాలా మందికి తెలిసిందే. దేశంలో ఇప్పటికే ద్రవ్యోల్బణం భారీగా పెరిగింది. 2023 డిసెంబర్‌లో 5.69 శాతం ద్రవ్యోల్బణం నమోదైంది. ఇది క్రమంగా పెరుగుతూనే ఉంది. 8.7 శాతంగా ఉన్న నిరుద్యోగిత రేటు ఆందోళన కలిగిస్తోంది. . అలాగే, మన దేశ తలసరి ఆదాయం చిన్న దేశాల కంటే తక్కువగా ఉండటం గమనార్హం. ఐఎంఎఫ్ ప్రకారం.. భారత తలసరి ఆదాయం 2,850 డాలర్లు మాత్రమే. 3,690 డాలర్లతో భూటాన్ మన కంటే మెరుగ్గా ఉంది. 34,550 డాలర్లతో జపాన్ మనకంటే చాలా ముందంజలో ఉంది. 56,040 డాలర్లతో జర్మనీ మనకు అందనంత ఎత్తులో ఉంది. అయితే జీడీపీ గురించి చెప్పుకొనే కేంద్ర పెద్దలు, తలసరి ఆదాయం గురించి కూడా ప్రస్తావించాల్సిన అవసరం కూడా ఉంది. అయితే తలసరి ఆదాయం గురించి ప్రశ్నించినపుడల్లా 140 కోట్ల జనాభానే అసలు కారణమని తెలివిగా తప్పించుకుంటున్నారని, ఇది ఎంత వరకు సమంజసమని ప్రతి పక్షాలు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి. ఒక సర్వే ప్రకారం.. ఏడాదికి రూ.5 లక్షలకు పైగా ఆదాయం ఉన్న కుటుంబాలు మన దేశంలో మూడింట ఒక వంతు మాత్రమే. మిగిలిన రెండొంతుల కుటుంబాలు పూట గడవడానికి తిప్పలు పడుతున్నాయి. దీనివల్ల ధనికులకు, పేదలకు మధ్య అంతరం నానాటికీ పెరిగిపోతోంది. దేశ సంపద మొత్తం ఒక శాతం జనాభా చేతుల్లో ఉండటమే దీనికి కారణంగా ఉన్నప్పటికీ దీని గురించి ఆలోచించే తీరిక కేంద్ర ప్రభుత్వానికి లేదు. ఎంత సేపూ ఎన్నికలు, మ్యానిఫెస్టోలు, బహిరంగ సభలు తప్ప దేశాభివృద్ధికి చేసేందేమిటని ప్రతి పక్షాలు విమర్శిస్తున్నాయి. దేశంలో పేద వారు పేదవారిగానే మగ్గిపోతున్నారని, ధనికులు మాత్రం ఇంకా ధనవంతులవుతున్నారని, ఇదెలా సాధ్యమని ప్రశ్నిస్తున్నాయి.. కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వందే భారత్ రైళ్ళను, డిజిటల్ కార్డులను చూపించి అదే దేశ ప్రగతి అని చెప్పుకుంటోంది. వాస్తవానికి పేదవాడికి కావల్సింది రైళ్ళలో ప్రశాంతంగా ప్రయాణం చేసే వెసులు బాటు కావాలి. వందే భారత్ రైళ్ళు ఎక్కే స్తోమత ఎంత మంది పేద వారికుంది... అందువల్ల వందల కోట్లు ఖర్చుపెట్టి వందే భారత్ రైళు వేసే కన్నా, పేద వారి అవసరాలు తీర్చే సాధారణ రైళ్ళు పెంచొచ్చుకదా అని ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయి. ఇక దేశంలో రైళ్ళ ప్రమాదాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. వాటిని అదుపుచేసే నాధుడు లేడు.. ఒక వేళ చేసే ప్రయత్నం చేసినా అవి తూతూ మంత్రంగానే ఉన్నాయి తప్ప శాశ్వాత పరిష్కారాలు కనిపించడంలేదు.. మరో పక్క మణిపూర్ మండుతున్నా, దేశ స్థాయిలో జరుగుతున్న ప్రవేశ పరీక్షల లీకులు జరుగుతున్నా మోదీ ప్రభుత్వం పట్టించుకునే స్థితిలో లేదు.. ఇంకో పక్క నల్లధనాన్ని అదుపు చేస్తామని, నిరుద్యోగాన్ని రూపుమాపుతామని, దేశాన్ని ప్రపంచ దేశాలకు ధీటుగా తయారు చేస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వ మాటల్లో ఎలాంటి పస ఉండడం లేదన్నది జగమెరిగిన సత్యం..

**జర్నలిస్టులకూ దక్కని ఫలాలు:** వీటికి తోడు నిత్యం సమాజ నిర్మాణానికి పాటు పడే జర్నలిస్టుల రైల్ల రాయితీలలో కూడా కోత విధించారు. జర్నలిస్టుల కిచ్చే 50 శాతం రాయితీని గత కరోనా కాలంలో రద్దు చేశారు. కరోనా వ్యాధి తీవ్రత తగ్గి మామూలు జీవన స్థితిగతులున్నా, ఆ రాయి తీలను తిరిగి పునరుద్ధరించలేదు.. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రాలు , సరిహద్దులు దాటి సమాచారాన్ని సేకరించే జర్నలి స్టులకు రాయితీల కోత శాపంగా పరిణమించింది. ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వాలు బస్సుల ఛార్జీలు ఎప్పటికప్పుడు పెంచు కుంటూ పోతుండడం, రైళ్ళలో రాయితీలకు కోత విధించడం లాంటి పనులు మోదీ చేస్తున్న అరాచక , ఏక పక్ష విధానాలకు అద్దం పడుతోందని సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి. అలాగే, వృద్ధులకిచ్చే రాయితీల విషయంలో కూడా ఇప్పటి వరకు ఒక నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం రాలేదంటే, దాని పని తీరు ఎంత దారుణంగా ఉందో తేటతెల్లమవుతోంది. గతంలో 60 ఏళ్ళు నిండిన వారందరికీ రైలు చార్జీలలో అన్ని క్లాసుల్లో రాయితీలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ఆ రాయితీని కూడా తుంగలో తొక్కారు. మరిలాంటి పరిస్థితుల్లో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందని కేంద్ర ప్రభుత్వం చెప్పుకుంటోందని ప్రతి పక్షాలతో పాటు, ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఎంత సేపూ అది చేశాం ఇది చేశామని చెప్పుకునే కేంద్ర ప్రభుత్వం వాస్తవాలను గ్రహించాలని వారంటున్నారు. అభివృద్ధి అంటే డిజిటల్ కార్డులు కాదని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడం కాదని వారు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మరో పక్క ప్రభుత్వాన్ని నడిపే నాయకులు, మంత్రులు సైతం నిమ్మకు నీరెత్తినట్లుండి, మోడీ చెప్పుచేతల్లో ఉన్నారని, వారు మంత్రులుగా కాకుండా ప్రచార కార్యకర్తలుగా మారిపోయారని, ఉత్తర భారతంలోని ప్రధాన మీడియాను మోడీ తమ గుప్పిట్లో పెట్టుకుని, అనుకూలంగా ప్రచారం చేసు కుంటున్నారని ప్రతిపక్షాలు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి.

**దాసరి దుర్గా ప్రసాద్**

# మిస్టర్ ఆసియా బిరుదు పొందిన
# తొలి తెలుగు వాడు దండమూడి



దండమూడి రాజగోపాలరావు (అక్టోబరు 16, 1916 – ఆగష్టు 6, 1981) భారత దేశ వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడు. అసమాన బలశాలి, అసాధారణ శక్తి సంపన్నుడు. వెయిట్ లిఫ్టింగ్‌లో ఆయన 'ఆంధ్రభీమ, ఇండియన్ టార్జాన్', ఇండియన్ హెర్క్యులస్, జాయింట్ ఆఫ్ ఇండియన్ బిరుదులను పొందారు. శరీర సౌష్టవ పోటీలో మిస్టర్ ఆసియా బిరుదును పొందిన తొలి ఆంధ్రుడే కాక తొలి భారతీయుడు. కృష్ణా జిల్లా ఉయ్యూరు సమీపంలోని గండిగుంటలో 1916 అక్టోబర్ 14న రైతు కుటుంబంలో జన్మించిన ఆయన కోడి రామ్మూర్తి నాయుని స్ఫూర్తితో బరువులు ఎత్తడంపై ఆసక్తి కలిగి, పెదపారుపూడి మండలం వాన పాములలో వెయిట్‌లిఫ్టింగ్ సాధన ప్రారంభించారు. 1938లో తొలిసారిగా పోటీల్లో పాల్గొని జిల్లా వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ 1940లో మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో చాంపియన్‌గా గెలుపొందారు. 1943 లండన్ ఒలింపిక్స్ ఆదిగా ... మూడు పర్యాయాలు దేశం పక్షాన విశ్వ క్రీడలకు ప్రాతినిధ్యం వహించారు. 1945లో జాతీయ స్థాయిలో 320 పౌండ్ల బరువు ఎత్తి విజేతగా నిలిచారు. 1948లో కోల్‌కతా వేదికగా జరిగిన ఆసియా బాడీ బిల్డింగ్ పోటీల్లో పాల్గొని... 'మిస్టర్ ఆసియా'గా గుర్తింపు పొందిన తొలి భారతీయుడు, అదీ తెలుగు వారు కావడం విశేషం. అలా 1948లో జరిగిన కామన్‌వెల్త్ పోటీల్లో పాల్గొన్న తొలి ఆంధ్రుడుగా నిలిచారు. 1945 నుంచి 1958 వరకు 13 ఏళ్లపాటు జాతీయ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌గా గెలుపొందుతూ వచ్చారు. ఆయన 1951లో ఢిల్లీలో జరిగిన ప్రథమ ఆసియా క్రీడోత్సవాలలో వెయిట్ లిఫ్టింగ్ పురుషుల సూపర్ హెవీ వెయిట్ (ం105 కేజీలు) వర్గములో కాంస్య పతకాన్ని గెలుచు కున్నారు. రాజగోపాలరావు అనేక రాష్ట్రాలు, దేశాలలో ప్రదర్శనలిచ్చారు. తెలుగు రంగస్థల, సినిమా నటుడుగా 1963లో విడుదలైన నర్తనశాల సినిమాలోనూ, 1965లో విడుదలైన వీరాభిమన్యు సినిమాలోనూ, భీముని పాత్ర సమర్థ వంతంగా పోషించారు. రాష్ట్ర ఒలింపిక్ సంఘం వ్యవస్థాపకుడిగా, వెయిట్‌లిఫ్టింగ్ అసోసియేషన్‌కు చాలా ఏళ్లపాటు ఉపాధ్యక్షుడిగా కొనసాగారు. విజయవాడలో సొంతంగా వ్యాయామశాల నెలకొల్పారు. రాష్ట్ర వ్యాప్తంగా జిమ్‌ల ఏర్పాటుకు కృషి చేశారు. విజయవాడ మహాత్మాగాంధీ రోడ్డులో స్థలం విరాళంగా ఇచ్చి... ఇండోర్ స్టేడియం నిర్మాణానికి కారకులయ్యారు. ఆయన పేరు మీద ఉన్న ఇండోర్ క్రీడా ప్రాంగణానికి "దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం" అని నామకరణం చేశారు. దాన్ని నాట రాష్ట్ర ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య ప్రారంభించారు. రాజగోపాలరావు 1981, ఆగష్టు 6న మరణించారు.

**రామ కిష్టయ్య సంగనభట్ల**

# అన్నదానం చేస్తే మంచిది..

హిందూ మతంలో తిథులు, వారాలు, నక్షత్రాలు, రాశులు ఇలా ఒక్కోదానికి ఒక్క ప్రత్యేకత ఉంది. తిథి వార నక్షత్రాల మేరకు నడచుకోవడం సనాతనంగా వస్తోంది. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుక్ల పక్ష పౌర్ణమిని శరత్ పూర్ణిమగా పేర్కొంటారు. ఈ పూర్ణిమను పలు ప్రాంతాల ప్రజలు పండుగగా చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున శ్రీకృష్ణుడు, రాధలతో పాటు శివపార్వతులను పూజించే సంప్రదాయం ఉంది. అంతే కాదు చంద్రుడిని కూడా పుజిస్తారు. శరత్ కాలంలో ఈ రోజున చంద్రుడు 16 కళల్లో ప్రకశిస్తాడని.. చంద్రుని కిరణాలలో అమృతం ఉంటుందని నమ్మకం. ఈ రోజున చేసే పూజకు, స్నానానికి, దానానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. శాస్త్రాల ప్రకారం ఈ రోజున దానధర్మాలు చేయడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందుతారని న మ్మిక. పంచాంగం ప్రకారం ఆశ్వీయుజ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి తిథి అక్టోబర్ 16 బుధవారం రాత్రి ప్రారంభమవుతుంది. ఇది మరుసటి రోజు అంటే గురువారం అక్టోబర్ 17 సాయంత్రం 04:53 గంటలకు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో శరత్ పూర్ణిమ పండుగను అక్టోబర్ 16 న మాత్రమే జరుపుకుంటారు. ఆ రోజు సాయంత్రం చంద్రోదయం జరుగుతుంది.

# జిల్లాలోని విద్యుత్ ఉద్యోగులతో
# సూర్యఘర్ పథకంపై కలెక్టర్ సమీక్ష

**మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** జిల్లాలో పిఎం సూర్యఘర్ పథకం అమలులో వేగాన్ని పెంచి నిర్ణీత లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యుత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ 'పీఎం సూర్యఘర్ - బిజిలి ముఫ్తి యోజన' పురోగతిపై జిల్లా లోని విద్యుత్ ఉద్యోగులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని, దాన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత అందరి పైన ఉన్నదని స్పష్టం చేశారు.



ప్రజలందరికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేయాలనే మంచి ఆలోచన తో 78,000 రూపాయల వరకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని, ఈ చక్కని అవకాశం సద్వినియోగం చేసుకునేలా వినియోగదారులను ప్రోత్సాహించాలని విద్యుత్ ఉద్యోగులకు దిశానిర్దేశం చేశారు. ఇందులో ఎనర్జీ అసిస్టెంట్లు కీలకపాత్ర పోషించాలని ఆదేశించారు. జిల్లాలో 1200 మంది వినియోగదారులు పీఎం సూర్యఘర్ యోజన కింద నమోదు చేసుకోగా కేవలం 142 మంది వినియోగదారులకు మాత్రమే గ్రిడ్ తో అనుసంధానం చేయటం జరిగిందని, అందులో 102 మంది వినియోగదారులకు సబ్సిడీ అందజేయడం జరిగిందని విద్యుత్ అధికారులు కలెక్టర్ కు వివరించారు.

గత రెండు నెలలుగా పథకం అమలులో పురోగతి ఆశాజనకంగా లేదని వేగం పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కలెక్టర్ సూచించారు. విద్యుత్ సహాయకులు తగినంత శ్రద్ధ చూపాలని, దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఇంటికి పోయి వారితో మాట్లాడి నిర్ణీత లక్ష్యాలను సాధించాల్సి ఉందన్నారు. ఇకపై రెండు మూడు రోజులకు ఒకసారి ఈ పథకం గురించి సమీక్ష చేస్తానని , ఎవరిని ఉపేక్షించేది లేదని, పురోగతి సాధించని వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో కృష్ణ ఎన్టీఆర్ జిల్లాల నోడల్ అధికారి భాస్కర్ రావు, కృష్ణాజిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ సత్యానందం, మచిలీపట్నం ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు డీఈలు , విద్యుత్ సహాయకులు పాల్గొన్నారు.

# డిస్లెక్సియా వారోత్సవాల నిర్వహణ

## పార్క్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహణ




**మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** డిస్లెక్సియా వారోత్సవాల్లో భాగంగా వాక్ థాన్ సంధర్భంగా మంగళవారం డిస్లెక్సియా- నిర్దిష్ట అభ్యసన వైకల్యం (స్పెసిఫిక్ లెర్నింగ్ డిజేబులిటీ) గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, అవగాహన లక్ష్యంగా నగరంలోని స్థానిక గర్ల్స్ ప్రాథమికోన్నత పాఠశాల( పార్క్ ) అవగాహన కార్యక్రమాన్ని, వాక్ థాన్ (ర్యాలీ) నీ నిర్వహించుట జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం. ఈ. ఓ.-2 గురు ప్రసాద్, కె.ఏడుకొండలు పార్క్ స్కూలు ప్రధానోపాధ్యాయులు బి రామకృష్ణ, ఐఇఆర్పి జి.స్వాతి ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను జీవితాంతం జైలులో పెట్టినా
# నాసిరకం మద్యం పాపం పోదు
## ఎమ్మెల్యే జీవీ
## రావులాపురం, గండిగనుములలో పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న జీవీ, మక్కెన





**మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** జే-బ్రాండ్ల జగన్ రెడ్డిని జీవితాంతం జైల్లో పెట్టినా మద్యం కుంభకోణంలో అతడు చేసిన పాపాలు పోవని ధ్వజమెత్తారు తెలుగుదేశం పార్టీ వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని అయిదేళ్లు ప్రజల రక్తమాంసాలతో వ్యాపారం చేసిన రాక్షసుడికి అసలు కూటమి ప్రభుత్వం విధానాలపై మాట్లాడే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జగన్ దుర్మార్గపు విధానాలను సంస్కరించి అత్యంత పారదర్శకంగా నూతన విధానం తీసుకువస్తే పసలేని పిచ్చి విమర్శలు చేస్తున్నారని మంగళవారం ధ్వజమెత్తారాయన. పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా బొల్లాపల్లి మండలం రావులాపురం, గండిగనుములలో మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలిసి పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే జీవీ భూమి పూజ నిర్వహించి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడిన ఆయన జగన్ పాలన లో నాసిరకం మద్యం సరఫరా చేసి 30 వేల మంది అక్కాచెల్లెళ్ల తాళిబొట్లు తెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.50 ఉన్న మద్యం రూ.250 చేసి దోచుకుంది వాస్తవం కాదా అని నిలదీశారు . రాష్ట్ర ప్రజలు ఆ జగన్, ఆ అవినీతి ప్రభుత్వం వద్దని ఇంటికి సాగనంపారని గుర్తు చేశారు. నాడ జగన్‌రెడ్డి తెచ్చిన తప్పుడు విధానాన్ని పూర్తిగా సంస్కరించి.. పారదర్శక విధానం తెస్తే దానిపైనా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రూ.99కే నాణ్యమైన మద్యాన్ని అందజేయబోతున్నారన్నారు. టెండర్లు పిలిచి లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించారని, కలెక్టర్లు, ఐఏఎస్‌ల సమక్షంలో పారదర్శకంగా చేశారన్నారు. దీనికి పూర్తివిరుద్ధంగా సాగిన జగన్ జమానాలో అయిదేళ్లపాటు డిజిటల్ పేమెంట్లకు కూడా అవకాశం ఇవ్వకుండా వాళ్

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గ్రామపంచాయతీలో పల్లె పండుగ

## ప్రగతికి అండగా పంచాయతీ వారోత్సవాలు
## మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని)



**కలిదిండి అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం స్థానిక కలిదిండి మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మాజీ ఏం సి మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని) పాల్గొని వెంకటాపురం గ్రామంలో, రూ 27.48 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన గుత్తుల శ్రీనివాస్ ఇంటి నుండి ఆర్ అండ్ బి రోడ్డు వరకు, మరియు సుంకర రాంబాబు ఇంటి దగ్గర నుండి, వడ్డీ వెంకటేశ్వర్లు ఇంటి వరకు సిమెంట్ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి ( నాని) మాట్లాడుతూ పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రాష్ట్రంలోని 13 వేలకు పైగా గ్రామ పంచాయతీల్లో 4500 కోట్లతో చేపట్టే 30 వేల అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలో శంకుస్థాపన చేయడం గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుంది అన్నారు. కలిదిండి మండలానికి 60 పనులకు గాను 5 కోట్ల 81 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, తెలియజేశారు. గ్రామాల్లో నరేగా నిధులు ద్వారా మంజూరైన సీసీ రోడ్లకు అభివృద్ధి అంటే ఏమిటో ఈ కూటమి ప్రభుత్వం చేసి చూపిస్తుంది అన్నారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ నిధులను తప్పుదోవ పట్టించి దొరికినోడికి దొరికినంతగా దోచుకు తిన్నారని, అందుకే అభివృద్ధి లేక గ్రామాలు విలవిలాడయని ఇప్పుడు పంచాయతీరాజ్ శాఖ మాత్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ వల్ల రానున్న కాలంలో గ్రామపంచాయతీలు గ్రామాలు శోబోయానంగా మారతాయని, గ్రామంలో సిసి రోడ్డు,డ్రైనేజీ, ప్రతి ఇంటికి నీటికుళాయి, ప్రతి ఇంటికి మరుగుదొడ్లు వస్తున్నాయన్నారు. అదేవిధంగా రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులు కూడా వేసి మన ఆంధ్రప్రదేశ్ రూపురేఖలు మార్చడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అహర్నిశలు కష్టపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ చౌదరి( నాని) మరియు గ్రామ సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు,గుడిపాటి శివరామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కూరెళ్ల ఏడుకొండలు,కూరెళ్ల శ్రీనివాసరావు,దాసరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సిరివెళ్ల అయ్యన్న, పేరం వెంకన్న, పరస వెంకన్న బాబు, కట్టా నాగబాబు, మారగాని శ్రీనివాసరావు, మారగాని కృష్ణ, సాన బోయిన విష్ణుమూర్తి,మరియు పంచాయతీరాజ్ ఏఈబోయిన శ్రీనివాసరావు, మండల ఉపాధి హామీ పథకం ఏపీవో అండ్ ఈ సి మాతా ఆనంద్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ వై రాజేష్, గ్రామ సచివాలయ కార్యదర్శి మరియు సచివాలయ సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలుగ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు 50 వేల సాయం



**నూజివీడు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ముసునూరు మండలం అక్కిరెడ్డి గూడెం షిర్డీసాయి బాబా మందిరం చైర్మన్ పి, నరసింహారావు విజయవాడ వరద బాధితులకు రూ,50 వేల చెక్ ను రాష్ట్ర గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి అందజేసిన పి,నరసింహారావు

# పట్టబద్రుల ఓటు నమోదు ప్రక్రియలో కాగిత



**బంటుమిల్లి అక్టోబర్15 (ఆంధ్రపత్రిక) ;** బంటుమిల్లి మండలం అర్తమూరు గ్రామపంచాయతీ పరిధిలో 2025 సం,,రం పట్టబద్రుల ఎమ్మెల్సీ ఓటర్లను అప్లికేషన్ పూర్తి చేసే ప్రక్రియలో పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. పట్టభద్రులు పట్టా అక్టోబర్ 2021 నాటికి పూర్తిచేసిన వారికి ఓటు హక్కు కల్పించే విధంగా దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని మంగళవారం నాడు అర్తమూరు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. పట్టభద్రులు అయినవారికి ఓటు హక్కు కల్పించాలి అంటే అక్టోబర్ 2021 నాటికి డిగ్రీ లేక బీటెక్ పూర్తి చేసి ఉన్నవారు ప్రొవిజనల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ ఓటర్ ఐడి కార్డు జిరాక్స్ పాస్ పోర్ట్ సైజు ఫోటో ఉన్నట్లయితే వీరికి 2025వ సంవత్సరం పట్టభద్రుల ఓటు హక్కు కల్పించే విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు , బీసీ సెల్ నాయకులు జొన్నలగడ్డ కొండలరావు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొర్ర కాశి విశ్వేశ్వర రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఓటర్ల చేర్పించడం జరిగింది...

# రవాణా శాఖ జోన్-3లో ఎస్సీ, ఎస్టీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్స్ సీనియారిటీ లిస్టు సరిచేయాలి

## -"సమతా సైనిక్ దళ్"

**విజయవాడ అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** గాంధీనగర్‌లోని స్థానిక ప్రెస్ క్లబ్‌లో సమత సైనిక్ రాష్ట్ర అధ్యక్షుడు బేతాళ సుదర్శనం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ జోన్ పరిధిలో ఎస్సీ ఎస్టీ పరిపాలనా అధికారులు సీనియారిటీపై అక్టోబర్ 10, 2024న జారీ చేసిన ఉత్తర్వులను ఎస్సీ,ఎస్టీ అధికారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు అని . ఈ ఉత్తర్వులు సుప్రీం కోర్టు తీర్పులను వ్యతిరేకంగా ప్రస్తావిస్తూ, సీనియర్ సాధారణ, అధికారుల సీనియారిటీని తిరిగి తెస్తున్నట్లు పేర్కొనడం చట్టానికి వ్యతిరేకంగానే ఉందిఅని,చట్ట వ్యతిరేకత క్యాచ్ అప్ రూల్ అనుసరించడం సుప్రీం కోర్టు తీర్పు మరియు జీవో ఎంఎస్ నెంబర్ 26, 20.2.2009 ప్రకారం వ్యతిరేకంగా ఉంది, క్యాట్అప్ రూల్ ఎస్సీ, ఎస్టీ అధికారుల పదోన్న తిలో సీనియారిటీని అడ్డుకుంటున్నదిఅన్ని,ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులు అనేక దశాబ్దాల ఆందోళన తర్వాత సాదించుకున్న రాజ్యాంగ సవరణలు (77వ, 85వ) మరియు కీలకమైన నాగరాజ్ మరియు జర్నైల్ సింగ్ తీర్పులు ఎస్సీ/ఎస్టీ అధికారులకు సీనియారిటీకి హక్కు కల్పించాయి. భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, ఎస్సీ,ఎస్టీల పట్ల వివక్షత చూపుతున్న రవాణా శాఖ కమిషనర్ మనీష్ కుమార్ సిన్హా,జె.టి.సి రమశ్రీ ని వెంటనే విధులనుండి తప్పించాలి అని ,రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎలాంటి ఉతర్వులు లేకుండానే ప్రమోషన్లలో క్యాచ్అప్ రూల్స్ అమలును నిలిపేయాలి,మరియు ప్రమోషనలో కాన్ సీక్వెనియల్ సీనియారిటీని అమలు చేయమని ప్రభుత్వం చెప్పిన వినకుండా ఎస్సి,ఎస్టీల రాజ్యాంగ హక్కులను హరించి వేస్తూ, అన్యాం చేస్తున్న కమీషనర్ మనీష్ కుమార్ సిన్హాజె డి సి రామశ్రీ వీరు



కామన్ సీనియార్టిలిస్టును అమ చేస్తూ, ప్రమోషన్లలో రిజర్వేషన్లను ఎత్తివేసే కుటను ఆపాలి అని,ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ) అక్టోబర్ 10, 2024 మరియు అక్టోబర్ 12, 2014న్ జారీ చేసిన సీనియారిటీ జాబితాలను నిలిపివేయాలని ఎస్సీ, ఎస్టీ అధికారుల సీనియారిటీని కాపాడాలని డిమాండ్ చేస్తునామ్ అన్నరు. ఈ అధికారులపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు అధికారులు పరిశీలించి వెంటనే తగు న్యాయము చేయనిచో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగ సంఘాలన్నీ ఏకతాటిపై వచ్చి సచివాలయం ముట్టడికి కార్యాచరణ చేయనున్నట్లు వివరించారు. ఈ డాక్టర్ మధు ఇంకాయ్య : ఇండియన్ లేబర్ పార్టీ జాతీయ అధ్యక్షుడు,మరియు దాసరి చెన్నకేశవులు,ఆర్. పి. ఐ. స్టేట్ ప్రెసిడెంట్,ఆంధ్ర మాల్యాద్రి కే వి పి యస్ స్టేట్ సెక్రట్రి వై . శ్యామ్ కుమార్ బిఐస్ స్టేట్ సెక్రెటరీ,నల్లబోతుల మోహన్ కుమార్ ధర్మ, రాష్ట్ర అధ్యక్షులు ఎరుకుల పోరాట సమితి, తదితర ఎస్సీ ఎస్టీ ఉద్యోగ, ఉద్యమ, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఇసుజు మోటార్స్ ఇండియా నుంచి డి-మ్యాక్స్ ఆంబులెన్స్

**విజయవాడ అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** పూర్తిగా ఏఐఎస్-125 టైప్ సి ఆంబులెన్స్ నిర్దేశనలతో నిర్మించబడిన ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ ప్రారంభాన్ని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రకటించింది. ఈ మార్గదర్శకమైన ఆంబులెన్స్ అత్యవసర వైద్య సంరక్షణ సేవలలో ఒక కొత్త ప్రామాణికాన్ని ఏర్పరుస్తూ, రోగుల రవాణాలో అసమానమైన విశ్వసనీయత, భద్రత, సౌకర్యాన్ని అందించే వేగవంతమైన స్పందనను అందించుటకు తయారుచేయబడిం ది. ఇసుజు యొక్క నిరూపిత సాంకేతికత, ఆరోగ్య సంరక్షణ అందించేవారికి అవగాహనతో కొత్త ఇసుజు డి-మ్యాక్స్ ఆంబులెన్స్ రూపొందించబడింది. ఇది దేశంలో 'బేసిక్ లైఫ్ సపోర్ట్' ఆంబులెన్సులలో ఒక కొత్త యుగాన్ని ప్రారంభించే 14 'బెస్ట్-ఇన్-క్లాస్' లక్షణాలతో వస్తోందని ఇసుజు మోటార్స్ ఇండియా డెప్యూటి మేనేజింగ్ డైరెక్టర్ తోరు కిషిమోటో పేర్కొన్నారు.




# సమ్భవ్ హ్యాకథాన్2024ను ప్రారంభించిన అమెజాన్

**విజయవాడ అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఈ-కామర్స్‌లో భారతీయ చిన్న, మధ్యస్థ వ్యాపారాల కోసం నెక్స్ట్ జెన్ టెక్, ఏఐ శక్తితో కూడిన ఆవిష్కరణలను రూపొందించడానికి సమ్భవ్ హ్యాకథాన్ 2024ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. ఈ హ్యాకథాన్ భారతదేశంలో జరిగే సంస్థ యొక్క ప్రధాన వార్షిక శిఖరాగ్ర సదస్సు యొక్క ఐదవ ఎడిషన్ అయిన అమెజాన్ సమ్భవ్ 2024కి లీడ్ అప్‌లో భాగంగా ఉంది. భారతదేశం యొక్క డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడేందుకు భారతదేశం అంతటా ఆవిష్కర్తలను ఆహ్వానిస్తుంది. దీని కోసం స్టార్టప్ ఇండియా, డీపీఐఐటీ, నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్ఐఎఫ్) ఇండియా, ఎన్ఐఎఫ్ ఇంక్యుబేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ కౌన్సిల్ తో అమెజాన్ భాగస్వామ్యం కుదుర్చుకుంది.

# కాంట్రాక్టు/ఔట్సోర్సింగ్ పద్ధతిపై ఉద్యోగం

**విజయవాడ అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఎన్.టి.ఆర్. జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యములో నడపబడుచున్న వన్ స్టాప్ సెంటర్, విజయవాడ నందు కాంట్రాక్టు/ఔట్సోర్సింగ్ పద్ధతిపై పనిచేయుటకు స్థానిక అర్హులైన 18 నుండి 42 సంవత్సరాల వయస్సు గలిగిన మహిళా అభ్యర్థులు నుండి ఈ క్రింది పోస్టులకు దరఖాస్తులు కోరియున్నారు . SC,ST,BC,EWS మహిళలకు 5 సంవత్సరాలు మరియు దివ్యాంగులకు 10 సంవత్సరాల గరిష్ట వయస్సు సడలింపు కలదు. 1)సెంటర్ అడ్మినిస్ట్రేటర్ -1 పోస్ట్, 2) సైకో-సోషల్ కౌన్సెలర్ -1 పోస్ట్ 3) సెక్యూరిటీ గార్డ్/నైట్ గార్డ్ - 2 పోస్టులు పైన ప్రకటించిన పోస్టులకు దరఖాస్తులు స్వీకరించుటకు గడువు 16.10.2024 నుండి 25.10.2024 వరకు, ఆసక్తిగల స్థానిక మహిళా అభ్యర్థులు ntr.ap.gov.in నుండి దరఖాస్తులు డౌన్లోడు చేసుకొని పూర్తిచేసిన అన్ని ధ్రువపత్రాల నకళ్ళు గజిటెడ్ అధికారిచే అటెస్ట్ చేయించి దరఖాస్తులు జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి వారి కార్యాలయము , డోర్ నెంబర్ 6-93, కార్మెల్ చర్చి ఎదురురోడ్, కానూరు, విజయవాడ వారి కార్యాలయమునకు అభ్యర్థులు స్వయముగా సమర్పించవలెనని జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారిణి జి. ఉమాదేవి ఒక ప్రకటనలోతెలిపారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పల్లె పండగ..

**కలిదిండి అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గం కలిదిండి మండలం గోపాలపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పోకల జోగిరాజు, మరియు మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని ) పాల్గొని గోపాలపురం గ్రామంలో 7.20 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మంజూరైన, గంజాల సాంబశివరావు ఇంటి వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణంపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని )గ్రామ సర్పంచ్, అనపర్తి వడ్డీ



కాసులు, మరియు మాజీ సర్పంచ్ వాకాని కోటేశ్వరరావు, ఉప సర్పంచ్ వాకాని సుబ్రమణ్యం, నాగలక్ష్మి,వాకాని నరసింహారావు, మారగాని నల్లి బాబు, మద్దూరు సూరయ్య, మండల పంచాయతీ రాజ్,ఏ ఈ బి శ్రీనివాసరావు, మండల ఉపాధి హామీ పథకం ఏపీఓ అండ్ ఈ సి మాత ఆనందరావు, గ్రామ సచివాలయ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి దాసరి కమలహాసన్, మరియు వార్డు మెంబర్లు గ్రామస్తులు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీల్లో రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ

## పాల్గొన్న కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ



**మేకవానిపాలెం (బందరు మండలం) అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** మేకవానిపాలెం, గోపువాని పాలెం గ్రామ పంచాయితీల నందు కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు (మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్) గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్ష్యుడు కుంచె దుర్గా ప్రసాద్,క్లస్టర్ ఇన్చార్జి తలారి సోమ శేఖర్, క్లస్టర్ ఇంచార్జి లంకె శేషగిరి రావు ల అధ్యక్షతన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 2 వ రోజు రోడ్డు నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగింది. కార్యక్రమం ఈ నెల 14 నుండి ఈ నెల 20 వ తేదీ వరకు వారం రోజుల పాటు నిర్వహించనున్నారు. 4,500 కోట్ల రూపాయల నిధులతో 30 వేలకు పైగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమైంది. ఇందులో సీసీ రోడ్స్, బి. టి.రోడ్స్, ప్రభుత్వ భవనాలకు ప్రహరీ గోడ, సీసీ డ్రైనేజీలు మొదలగు పనులకు నిధులు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపువాని పాలెం సర్పంచ్ వాలిశెట్టి చంద్రలేఖ, సుధాకర్, వాలిశెట్టి తిరుమలరావు, జొన్నల రంగారావు మొదలగువారు పాల్గొన్నారు.

PARVATHANENI BRAHMAYYA
SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE
Siddhartha Nagar, Vijayawada-520 010. Website: http://pbsiddhartha.ac.in
An Autonomous college, Affiliated to Krishna University
College with Potential for Excellence-Awarded by the UGC
Reaccredited at the level 'A+' by NAAC.
(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

SPOT ADMISSIONS IN POST GRADUDATE PROGRAMMES

Vacant seats in M.Sc., Mathematics, Physics, Chemistry, Computer Science and Computational Data Science programmes for the academic year **2024-2025** will be filled "on the spot" at **10.30 a.m. on 17th October, 2024** in accordance with the guidelines issued by APSCHE. Candidates who have not joined anywhere are required to be present with all their original certificates, APPG-CET Rank Card, Hall Ticket. Tuition Fee and processing fee are to be paid for the course selected as prescribed by APSCHE. It is informed that there will be no fee reimbursement for admissions made "on the spot". Visit college website http://pbsiddhartha.ac.in for details of vacant seats in courses.

Vijayawada,
Dt. 15-10-2024
(Sd/-) Principal

# ముసునూరు మండలంలో రోడ్లు,డ్రైనేజ్, త్రాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

**గృహ నిర్మాణ,.సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి సాధారణ వ్యక్తిలా ఆరుబయట అరుగుమీద కూర్చొని, ప్రజల సమస్యలను అడిగితెలుసున్న మంత్రి**







**నూజివీడు అక్టోబర్, 15 :(ఆంధ్రపత్రిక) :** ముసునూరు మండలం త్రాగునీరు, డ్రైనేజ్, రోడ్ల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి ప్రజలకు హామీ ఇచ్చారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో భాగంగా ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామంలో 15. 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న 5 సిసి రోడ్ల పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలో త్రాగునీటి సమస్య ఎక్కువగా ఉందని, రోడ్లు పాడై పోయి చాలా ఇబ్బందులు పడుతున్నామని, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేదని ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి పార్ధసారథి మాట్లాడుతూ గ్రామంలో త్రాగునీటి సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో డ్రైనేజి వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పంచాయత్రీ రాజ్ శాఖాధికారులను మంత్రి ఆదేశించారు. పాడైన రోడ్ల స్థానంలో కొత్తగా రోడ్లు నిర్మిస్తానని మంత్రి ప్రజలకు హామీ ఇచ్చారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా గ్రామాలను అభివృద్ధి చేయడమే 'పల్లె పండుగ' ముఖ్య ఉద్దేశ్యమన్నారు. 'పల్లె పండుగ' కార్యక్రమంలో గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ప్రజల ఇళ్లవద్దకు వెళ్లిన మంత్రి పార్థసారథి సాధారణ వ్యక్తిలా వారి ఆరుబయట గట్టుపై కూర్చొని వారి సమస్యలను మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకోవడం చూసిన ప్రజలు మంత్రి నిరాడంబ రతను చూసి ఆశ్చర్యపోయారు. అనంతరం గ్రామంలోని షిర్డీ సాయిబాబా దేవాలయాన్ని మంత్రి సందర్శించారు. దేవాలయ చైర్మన్ పి . నరసింహారావు వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి 50 వేల రూపాయల విరాళాన్ని మంత్రి పార్థసారథికి అందించారు. ఈ సందర్భంగా నరసింహారావును మంత్రి పార్థసారథి అభినందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మండల అధికారులు, కూటమి నాయకులు , గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ముసునూరు మండలంలో పల్లెపండుగ ఉత్సవం

- రూ. 82.25 లక్షల వ్యయంతో చేపట్టిన 16 సిసి రోడ్లకు శంఖుస్థాపన
- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం
- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి



**నూజివీడు అక్టోబరు,15(ఆంధ్రపత్రిక) :** జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. మంగళవారం ముసునూరు మండలంలోని నాలుగు గ్రామాల్లో 16 పనులకు యంజిఎన్ఆర్ఇజిఎస్ పనులు కింద రూ. 82.25 లక్షలు వ్యయంతో చేపడుతున్న సిసి రోడ్ల పనులకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారధి ఆయా గ్రామాల్లో శంఖుస్థాపన చేశారు. వీటిలో అక్కిరెడ్డిగూడెం గ్రామంలో రూ. 15.50 లక్షలతో 5 సిసి రోడ్లకు, సూరేపల్లి గ్రామంలో రూ. 16 లక్షలతో 3 సిసి రోడ్లకు, లోపూడి గ్రామంలో రూ. 21 లక్షలతో 1 సిసి రోడ్డుకు, చెక్కపల్లి గ్రామంలో రూ. 29.75 లక్షలతో 7 సిసి రోడ్లకు రాష్ట్ర గృహనిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమ పధకాలతోపాటు గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ప్రభుత్వం పల్లెపండుగ కార్యక్రమాన్ని ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 100 రోజుల్లో పెన్షన్ల కింద 4 వేల రూపాయలు ఒకటవ తేదీనే అందించడం జరుగుతున్నదన్నారు. . గత ప్రభుత్వం రైతుల నుండి సేకరించిన ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రూ. 1600 వందల కోట్ల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందని తెలిపారు. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఐదు మేజరు సాగునీటి ప్రాజెక్టులలో చింతలపూడి ఎత్తిపోతుల పధకం ఒకటని, రాబోయే రోజుల్లో ప్రాజెక్టును పూర్తిచేసి గోదావరి జలాలను కాల్వలగుండా పంపే ఏర్పాటును చేస్తామని మంత్రి తెలిపారు. గ్రామ సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు పూర్తినమ్మకంతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మీరుఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ ఐదేళ్లలో అన్ని హామీలను నెరవేర్చడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు కొండా దుర్గాభవానీ, జెడ్పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్, యంపిడివో జి. రాణి, తహశీల్దారు పురుషోత్తమశర్మ, పంచాయితీరాజ్ డిఇ కమలకిషోర్, ఎఇ ఆర్. దుర్గాప్రసాద్, ఎపివో రోజ్ లీలా, గ్రామ సర్పంచ్ లు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోలుసుని కలిసిన ముసునూరు ఎస్ ఐ



**నూజివీడు, అక్టోబర్, 15 :(ఆంధ్రపత్రిక) :** ముసునూరు మండలం సబ్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఎమ్, చిరంజీవి మంగళ వారం రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ని నూజివీడులోని మంత్రిగారి కార్యాలయంలో పూలమొక్కను అందించి మర్యాద పూర్వకంగా కలిశారు.

### వరద బాధితులకు పరుచూరి శ్రీనివాసరావు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు

## 20 వేల రూపాయల చెక్కు అందజేత



**పెదకూరపాడు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** వరద బాధితుల సహాయార్థం పెదకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్‌కు 20వేల రూపాయల చెక్కును అందించారు. పెదకూరపాడు మండలం లోని బుచ్చయ్య పాలెం గ్రామానికి చెందిన పరుచూ రి శ్రీనివాసరావు చిరు వ్యాపారి. పెదకూరపాడులో ద్విచక్ర వాహనం పైన గ్రామాల్లో తిరుగుతూ బి య్యం టిక్కీలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు. తనకున్నంతలో ఆపదలో ఉన్నవారికి తన వంతు సహకారాన్ని అందించడం కోసం ముందుకు వచ్చి 20 వేల రూపాయలు వరద బాధితులకు అందించిన శ్రీనివాసరావు అభినందనీయులని పలువురు కొనియాడారు.

## 20 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**పెదకూరపాడు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలం గారపాడులో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలతో పాటు 2 లక్షల రూపాయలతో నిర్మించనున్న గోకులం షెడ్డులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులను వైసీపీ నాయకులు దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఆగస్టులో జరిగిన గ్రామసభల్లో ఆమోదించిన పనులకు శంకుస్థాపన చేసుకుని సంక్రాంతి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలను మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు అర్తిమళ్ళ రమేష్ భాష్యం ఆంజనేయులు వడ్లమూడి అప్పారావు షేక్ ముంతాజ్ తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు గొల్లపల్లి విద్యార్థులు



**నూజివీడు అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక) :** అన్నే రామకృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గొల్లపల్లి విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలకు సెలెక్ట్ అయినారని ప్రధానోపాధ్యాయుని రాధి కారాణి తెలిపారు. నున్న జిల్లా పరిషత్ హైస్కూల్ లో జరిగిన అండర్ 17 బాలికల సెలెక్షన్ లో ముసలి మేఘున 9వ తరగతి ఫాయిల్ విభాగంలోనూ, ఈర్ల జయశ్రీ అనూష 9వ తరగతి సాబర్ విభాగంలోనూ సెలెక్ట్ అయినారు. వీరు నంద్యాల డియస్ఎ స్టేడియం 20 న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు జల్దు లక్ష్మి, మనోహరం, నాన్ టీచింగ్ సిబ్బంది వరలక్ష్మి, శిరీష, నారాయణ, రంగారావు పాల్గొన్నారు. తర్ఫీదునిచ్చిన ఫిజికల్ డైరక్టర్ రవీంద్రను మరియు క్రీడాకారులను అభినందించారు.

## దాతల సహకారమే - సమాజ సమస్యలకు పరిష్కారం



**నూజివీడు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** సమాజంలో వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుచున్న వారికి చేయూత అందించడానికి దాతల సహకారం ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా శాఖ డైరెక్టర్ వి. విజయ రామరాజు అన్నారు. మండలం లోని తోటపల్లి లో గల హీల్ కృత్రిమ అవయవ కేంద్రం లో ప్రముఖ సంఘ సేవకురాలు శ్రీమతి. మొవ్వ శారద, ఆమె భర్త దివంగత డా. కొత్త. రవీంద్ర బాబు పేరున ఇచ్చిన ఆర్థిక సహాయముతో ఏలూరు జిల్లా రమణక్కపేట కు చెందిన ఎన్. మౌనిక, సింగన్న గూడెం కు చెందిన సి. హెచ్. మేఘన, ఎన్టీఆర్ జిల్లా తిరువూరు కు చెందిన డి. శిరీష, జి. కొండూరు కు చెందిన ఎ. ప్రియాంక లకు కృత్రిమ కాళ్ళను అందచేసిన సందర్భముగా ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు కృత్రిమ కాళ్ళను ఉచితముగా అందచేయుటకు సహకరిస్తున్న దాతలు కాకరాల శంకర్ రావు తదితరులను అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ మేనేజ్ మెంట్ అండ్ ట్రైనింగ్ డైరెక్టర్ డా.వి.ఎన్. మస్తానయ్య, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సి. ఈ.ఓ. కూరపాటి అజయ్ కుమార్, సీనియర్ టెక్నీషియన్ కె. చిన్నా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లె పండుగ

### తాడినాడ సిసి రోడ్లు శంకుస్థాపన చేసిన తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మరియు మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి (నాని)



**కలిదిండి, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** స్థానిక కలిదిండి మండల పరిధిలోని తాడినడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని మంగళవారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఉపాధి హామీ నిధులతో మంజూరైన సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు పోకల జోగిరాజు, మాజీ ఏఎంసీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వల్లభనేని శ్రీనివాస్ చౌదరి(నాని )మరియు సర్పంచ్, కొత్తపల్లి బంగారాజు, రాము, శ్రీను, మాజీ ఎంపీటీసీ రంగరాజు, పంచాయతీరాజ్ ఏఈ బి శ్రీనివాసరావు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో అండ్ ఈ సి ఎం ఆనంద్ కుమార్, గ్రామ సెక్రెటరీ, వీఆర్వో, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారం






**విజయవాడ, అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక) :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని 2024లో స్వచ్ఛ భారత్- స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా, ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు, విజయవాడ విభాగంలోని ఆదాయపు పన్ను శాఖ ఆధ్వర్యంలో డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం చుట్టూ మానవహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం విజయవాడలో 15.10.2024న జరిగింది. ఈ మానవహార కార్యక్రమానికి ప్రధాన కమీషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ సునీతా బిల్లా కూడా పాలుపంచుకున్నారు. అంతర్జాతీయ టైక్వాండో క్రీడాకారిణి సింధు తపస్వి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సునీతా బిల్లా మాట్లాడుతూ- పరిశుభ్రత మరియు స్వచ్ఛత యొక్క ప్రాముఖ్యత గురించి, అది మానవాళికి ఎంత ముఖ్యమో, మన ఆరోగ్యానికి అది ఎందుకు అవసరమో చక్కగా వివరించి చెప్పారు. పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన భారత్‌ని స్థాపించడంలో దాని పాత్ర గురించి నొక్కి వక్కాణించారు. ప్రతి వ్యక్తీ స్వచ్ఛత, పరిశుభ్రత ఎందుకు పాటించాలో కూడా ఈ కార్యక్రమం వేదికగా ఆమె వివరించారు. అలాగే హరిత భారత్ కోసం ప్రతిఒక్కరూ ఈ స్వచ్ఛత సేవాకార్యక్రమంలో ఉత్సాహంగా పాలుపంచుకోవాలని, చుట్టూ ఉన్న పర్యావరణాన్ని సంరక్షించడానికి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కుమారి సింధు తపస్వి మాట్లాడుతూ- పరిశుభ్రత అనేది మన ఆరోగ్యంతో పాటూ మనం చేసే పనులపైన, మన సమర్థత పైన ఏ విధంగా ప్రభావం చూపిస్తుందో చెప్పారు. ఈ కార్యక్రమంలో నలంద కళాశాలకు చెందిన విద్యార్థులు, కేకేఆర్ గౌతమ్, గూడవల్లి మరియు సీఏ విద్యార్థులతో పాటూ నగరానికి చెందిన ఇతర సంస్థలు, కళాశాల విద్యార్థులు సైతం పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి విజయవాడ జాయింట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ కుమారి అభినయ ఎన్‌తో పాటూ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ శ్రీ దోనెపూడి విజయ్‌బాబు, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారులు శ్యామలాదేవీ, ఈశ్వరరావు, అంకమ్మ రావు, రామ్‌ప్రసాద్, రాఘవులు మరియు ఆదాయపన్ను విభాగంలోని ఇతర సిబ్బంది సైతం పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు ఉచితంగా సామూహిక నట్టల నివారణ కార్యక్రమం

**విజయవాడ, అక్టోబర్ 15(ఆంధ్రపత్రిక) :** జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ నుండి 31వ తేదీ వరకు గొర్రెలు మేకలకు. ఉచితముగా నట్టల నివారణ మందు వేయడం జరుగుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు.నట్టల నివారణ మందు వేయడం ద్వారా జీవాల బరువు పెరిగి, మరణాలు తగ్గుతాయన్నారు. రక్తహీనత నివారించబడి, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నట్టల నివారణ ముందును జిల్లాలోని ప్రతి పశు వైద్యశాలలోనూ అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. 15 రోజుల కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది గొర్రెలు మరియు మేకలకు ఉచితంగా మందులను వేయడం జరుగుతుందని జిల్లాలోని గొర్రె, మేకల పశుపోషకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు హనుమంతరావు ఆ ప్రకటనలో కోరారు.

## పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అయిన ఏలూరుజిల్లా, ముసునూరు మండలం, చింతలవల్లి గ్రామం, డోరు నెంబరు : 7-31 కాపురస్థుడు బండారు నాగేశ్వరరావు గారి కుమారుడు బండారు బాలకృష్ణ గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా !

నా క్లయింటుకు ఓపెన్ స్కూల్ సొసైటీ వారు జిల్లా పరిషత్ హైస్కూలు ముసునూరు వారి ద్వారా అక్టోబరు, 2015 లో నిర్వహించబడిన 10వ తరగతి (ఓపెన్ టెన్త్) పరీక్షలో ఉత్తీర్ణుడయినందున, మార్కుల మెమో రిజిస్టరు నెంబరు : N1506010073 (RR121874) ను జారీ చేసియున్నారు. సదరు మార్కుల మెమోను ఇతర సర్టిఫికెట్లతో కలిపి ఒక సంచి నందుంచి, ది.12-10-2024వ తేదీన ఫొటోస్టాట్ తీయించు నిమిత్తం ముసునూరు వచ్చి తిరిగి తన స్వగ్రామం వెళ్లుచుండగా, ముసునూరు, చింతలవల్లి గ్రామాల మధ్యలో సదరు సర్టిఫికెట్టు గల సంచి జారిపడిపోయినది. దర్శిలా సదరు సంచి మరియు సర్టిఫికెట్ల కొరకు నా క్లయింటు ఆ పరిసర ప్రాంతాలలో ఎంత వెదికిననూ దొరకలేదు. సదరు సర్టిఫికెట్టు దొరికిన వారు క్లయింటుకు అందజేయగలరు.

**నూజివీడు,**

**తేదీ : 15-10-2024.**

ఇట్లు,

(మదుపల్లి బసవారావు) న్యాయవాది,

సెల్ : 9441014828

# వరద బాధితులకు స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం

## ఇన్ఫోసిస్, రామకృష్ణ ఆశ్రమం సేవా కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 15, (ఆంధ్రపత్రిక) :** విజయవాడ వరద బాధితులకు ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సహాకారంతో సుజనా ఫౌండేషన్,రామకృష్ణ ఆశ్రమం ఆధ్వర్యంలో నిత్యవసర సరకులను పంపిణీచేయడం అభినందనీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి వై.సత్యకుమార్ ప్రశంసించారు. మంగళవారం భవానీపురం స్వాతిథియేటర్ రోడ్డులోని విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎన్డిఎ కార్యాలయంలో 3 వేల మందికి నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ భారీవరదలకు బుడమేరు కట్ట తెగిన కారణంగా విజయవాడలో లక్షల మంది ప్రజలు 10 రోజులపాటు అనేక ఇబ్బందులు గురికావడం జరిగిందని,ఆ సందర్భంలో రామకృష్ణ సేవాఆశ్రమ అధ్యక్షులు జపానంద స్వామిజీ ఇన్ఫోసిస్‌వారి సహకారంతో వేలాదిమంది వరద బాధితులకు నిత్యవసర సరుకుల కిట్లను పంపిణీ చేయడం జరిగిందని, వారి సేవలకు పాదాభివందనాలు తెలియజేస్తున్నామని అన్నారు. అలాగే సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో లక్షల మందికి భోజనాలు,నిత్యవసర సరుకులు,మంచినీరు,అత్యవసర వైద్య సేవా కిట్లను ఇంటింటికి పంచి వరదబాధితులకు సేవలు అందించడం అభినందనీయమని అన్నారు. వరదల సమయంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు 12 రోజులపాటు ఇంటికి వెళ్ళకుండా బస్సులో నిద్రించి, ఆఫీసులో వుండి వరద బాధితులకు సేవ చేసారన్నారు. ఆలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలను పంపడం,సైనికులను,హెలికాప్టర్లను పంపడం,తక్షణ వరదసహాయక నిధిని అందించడం వంటివి చేసి వరదబాధితులను ఆదుకుందన్నారు. ఇక వైసిపి అధినేత జగన్ ఒక్కరోజు కూడా వరదబాధితులను పరామర్శించకుండా,జైల్లో వున్న మర్డర్ కేసు ముద్దాయిలను పరామర్శించడానికి వెళ్ళారని,అదేవిధంగా కోటి రూపాయిల విరాళం ప్రకటించి ఒక్క రూపాయికూడా ఇవ్వలేదని ఈ సందర్భంగా మంత్రి విమర్శించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాశ్రమ అధ్యక్షులు జపానంద స్వామిజీ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని, ఇన్ఫోసిస్ సహకారంతో రామకృష్ణ సేవాశ్రమం వారు దేశ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని వివరించారు. బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ మాట్లాడుతూ విజయవాడకు వరదలు వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో లక్షల మందికి సహాయం అందిస్తున్న సుజనా చౌదరికి కృతజ్ఞతలు చెప్పారు. అలాగే ఇన్ఫోసిస్ సహకారంతో రామకృష్ణ ఆశ్రమ అధ్యక్షులు జపానంద స్వామీ అందిస్తున్న సేవలు ఎనలేనివని కొనియాడారు. అలాగే వరదలు వచ్చిన సమయంలో ఇంట్లో వుండి ఒక్క సేవాకార్యక్రమం కూడా చేయని ఈ వైసిపి నాయకులు అవాకులు చెవాకులు పేలుతున్నారని,రాష్ట్ర ప్రజలు వైసిపికి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చినా వీరికి బుద్ధిరాలేదని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ వైస్ ఛాన్స్ లర్ వెంకటేశ్వర్లు, బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, బిజెపి మైనార్టీమోర్చ అధ్యక్షులు షేక్ బాజి,బిజెపి సీనియర్ నాయకులు పనతాల సురేష్ ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాల్యం నుండి క్రమశిక్షణ దేశభక్తి పెంపొందించుకోవాలి

### రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** బాల్యం నుండి క్రమశిక్షణ దేశభక్తి పెంపొందిం చుకోవాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విద్యార్థు లకు ఉద్బోధించారు. స్థానిక చిలకలపూడి పాండురంగ మున్సిపల్ హైస్కూల్‌ను మంగ ళవారం మంత్రి సందర్శించి ఎన్. సి. సి.క్యాడేట్లకు యూనిఫాం పంపిణీ గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్. సి. సి.ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం అలవడుతుం దని, మాతృభూమికి సేవ చేసే అవకాశం కలుగుతుందని అన్నారు. దేశ నాయకులలో ఎంతోమంది ఎన్. సి. సి.ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుని దేశానికి ప్రజలకు సేవ చేసి కీర్తి గడించిన వారేనని అన్నారు.స్థానిక నాయకులు బండి రామకృష్ణ మాట్లాడుతూ మాజీ కేంద్రమంత్రి చిరంజీవి కూడా ఎన్. సి.సి. శిక్షణ ద్వారా కటోర శ్రమ అలవర్చుకున్న వారేనని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూవీ కృష్ణమూర్తి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పంచపర్వాల కాశీ విశ్వనాథం, 9వ డివిజన్ ఇంచార్జి కొట్టే వెంకట్రావు, స్థానిక నాయకులు కుంచే నాని, డిప్యూటీ డిఇఓ శేఖర్ సింగ్, ఎంఈఓలు దుర్గాప్రసాద్, గురు ప్రసాద్, విద్యా కమిటీ చైర్మన్ సతీష్, ఎన్సిసి అధికారి ఏ.వి. రామాంజనేయులు, పిడి రమేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శప్రాయం

### మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 15, (ఆంధ్రపత్రిక) :** నేటి యువతకు మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి మంత్రంగా నిలిచారని, ఆయన జీవితం ఆదర్శప్రాయమని మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కొనియాడారు. మంగళవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 55వ డివిజన్ లోని నైజాం గేట్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనారిటీ సీనియర్ నాయకులు బాజీ బాబా అద్వర్యంలో మాజీ రాష్ట్రపతి, భారత రత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న వెలంపల్లి ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి ఘన నివాళులర్పించి అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు పంపిణీచేసారు. ఈ సందర్భంగా వెలంపల్లి మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశానికి రాష్ట్రపతిగా, శాస్త్రవేతగా మహనీయమైన ఎనలేని సేవలను అందించారని అన్నారు. ఏపీజే అబ్దుల్ కలాం అడుగుజాడలలో యువత నడవాలని అన్నారు. పేదరికం ప్రతిభకు అడ్డుకాదని ఏపీజే అబ్దుల్ కలాం నిరూపించారన్నారు. నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతు దేశానికి అబ్దుల్ కలాం ఎనలేని సేవలను అందచేసారని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శీరంశెట్టి పూర్ణచంద్రరావు, షేక్ రెహమాతున్నీసా, యరడ్ల ఆంజనేయ రెడ్డి , ఎండి. ఇర్ఫాన్, బాపతి కోటిరెడ్డి, వివిధ కార్పొరేషన్ల మాజీ చైర్మన్‌లు, డైరెక్టర్లు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నాయకులు, మహిళా నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ చీమలపాడు గ్రామ శాఖ మహాసభ



**ఎ. కొండూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఎ. కొండూరు మండలంలోని చీమలపాడు గ్రామంలో సిపిఎం పార్టీ గ్రామ శాఖ మహాసభ మంగళవారం ఎస్.కె మరియమ్మ అధ్యక్షతన పానెం ఆనందరావు స్వగృహము వద్ద జరిగింది. ఈ మహాసభలో మహిళా సంఘం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ శ్రీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు నిత్యావసర సరుకుల ధరలు పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలు ప్రజల మీద ఏ విధంగా భారాలు పడుతున్నాయో వివరించారు. సిపిఎం పార్టీ ఈ భారానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈమహాసభలోఎ. కొండూరు మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు పి ఆనందరావు ఎం స్వరాజ్యం పి ఎలిజిబెత్ రాణి జల్లి మారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను సీజ్ చేస్తాం!

### లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించిన సీఐ కె.గిరిబాబు



**తిరువూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే వాహనాలను సీజే చేసి కేసుల నమోదు చేస్తామని సీఐ కె. గిరిబాబు హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లా తిరువూరు పట్టణంలోని బోసు బొమ్మ సెంటర్ లో మంగళవారం వాహనాలు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ డ్రైవింగ్. వాహనాలకు సరైన పత్రాలు లైసెన్సు లేకుండా తిరుగుతున్న వాహన చోదకులకు హెచ్చరిస్తూ. తప్పనిసరిగా ప్రభుత్వం వారు జారీ చేసిన అన్ని పత్రాలు ఉండాలని ట్రాఫిక్ రూల్స్ పాటించాలని అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే డ్రంక్ అండ్ డ్రైవ్ కింద కేసులు నమోదు చేస్తామని మైనర్ బాలురు ద్విచక్ర వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా వద్దని వారికి ద్విచక్ర వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ద్విచక్ర వాహన చోదకులు వాహనాలు నడిపేటప్పుడు ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ కొరకు హెల్మెట్ ధరించాలని వాహనాల్లో కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించి ప్రమాదాలకు గురి కావద్దని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే తాము తీసుకునే చర్యలకు బాధ్యులవుతారని ఈ సందర్భంగా సిఐ కె గిరిబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే వసంతకి ఘన స్వాగతం పలికిన తెలుగు యువత



**మైలవరం, అక్టోబర్ 15:(ఆంధ్రపత్రిక):** సీసీ రోడ్ల నిర్మాణానికి విచ్చేసిన ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు మంగళవారం మైలవరంలో తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రహదారులన్ని పసుపుమ యంతో నింపి వేశారు. మైలవరం పట్టణ ప్రాంతం గత ఐదేళ్లు అభివృద్ధి నోచుకోక ఇబ్బందులు పడుతున్న సమయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల త్వరితగతిన మైలవరం ప్రాంతం అభివృద్ధి చెందిందని ఉత్సాహంతో, ఎమ్మెల్యే వసంత ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు మరెన్నో చేయాలని, మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితిష్ ఆధ్వర్యంలో మైలవరంలో ఏ రహదారి చూసిన తెలుగు తమ్ముళ్లు ఉత్సాహంతో కదం తొక్కారు. తెలుగు యువత, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటేలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ



**బంటుమిల్లి అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** స్థానిక కొమ్మారెడ్డి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 06-10-2024 (ఆదివారం) ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ హైయర్ సెకండరీ స్కూల్ ఇండోర్ స్టేడియం, అన్నా నగర్, చెన్నై నందు మవాతిక షిటోరియో కరాటే ఇంటర్నేషనల్ వారిచే నిర్వహించబడిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2024 నందు వివిధ రాష్ట్రాల నుంచి సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో కొమ్మారెడ్డి విద్యార్థులు ఐదుగురు వివిధ విభాగాలలో పతకాలు సాధించారు..పతకాలు సాధించిన విద్యార్థుల వివరాలు...టి లాస్య ( పదవ తరగతి )14 సం" కటా విభాగంలో ప్రథమ స్థానం. పి యోక్షిత( ఐదవ తరగతి )10 సంవత్సరాల కటావిభాగంలో ప్రథమ స్థానం ఏ విష్ణు శ్రీ( ఆరవ తరగతి) 11 సంవత్సరాల కటా విభాగంలో తృతీయ స్థానం కె హర్షిణి (నాలుగవ తరగతి )9 సంవత్సరాల కటా విభాగంలో తృతీయ స్థానం కె నోహిత్ వైష్ణవ్ ( మూడవ తరగతి)8 సంవత్సరాల కటావిభాగంలో తృతీయ స్థానం. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్,, స్కూల్ సెక్రటరీ మరియు కరస్పాండెంట్ శ్రీమతి కె ఎస్ వి జి శోభ స్కూల్ హెడ్మాస్టర్ ఎన్ శ్రీనివాసరావు కరాటే కోచ్ ఎస్ వెంకటేశ్వరరావు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పలువురు తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

### వరి పంటను పరిశీలిస్తున్న డిడి మాధవీ లత

## కుమ్మరికుంట్లలో పొలం పిలుస్తోంది



**ఎ.కొండూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** ప్రత్తిలో సమగ్ర సూక్ష్మపోషక యాజమాన్యం తప్పనిసరి అని జిల్లా వనరుల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్ టి.మాధవిలత అన్నారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు చేస్తూ మెగ్నీషియం లోపమున్నప్పుడు ముదురు ఆకులు,అంచుల నుండి మధ్య భాగం పసుపురంగుకు మారతాయని, ఆకుల ఈనెల మాత్రం ఆకుపచ్చగా వుంటాయని, ఆకులు ఎర్రబారి ఎండిపోయి రాలిపోతాయని, ఈ లోపం పొటాషియం ఎక్కువగా ఉన్న నేలలో సామాన్యంగా కనిపిస్తుందన్నారు.మెగ్నీషియం లోపనివారణకు లీటరు నీటికి 10గ్రా.మెగ్నీషియం సల్ఫేట్,పైరు వేసిన 45 లేదా 75రోజుల తరువాత రెండు సార్లు పిచికారి చేయాలన్నారు.అలాగే జింకు లోప లక్షణాలు మొక్క మధ్య ఆకుల మీద కనిపిస్తుందని ఆకుల ఈనెలు ఆకుపచ్చగా వుండి ఈనెల మధ్య భాగం మాత్రమే పసుపుపచ్చగా మారుతుందని, కొమ్మ చివరి ఆకులు చిన్నవిగా వుండి,ముడతలు పడి,కణుపుల మధ్య దూరం తగ్గుతుందని, సేంద్రియ పదార్థం తక్కువైనా భాస్వరం ఎక్కువగా ఉన్న నేలల్లో ఈ లోపం కనిపిస్తుందన్నారు. జింకు లోప నివారణకు ఆఖరి దుక్కిలో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేటు వెయ్యాలని,లేదా పైరు మీద జింకు లోప లక్షణాలు గుర్తించిన వెంటనే లీటరు నీటికి 2గ్రా.జింకు సల్ఫేటు 5-6 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారి చేయాలన్నారు.బోరాన్ లోప నివారణకు పైరు వేసిన 60 లేదా 90 రోజుల తరువాత లీటరు నీటికి 1-1.5గ్రా.బోరాక్స్ వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.డి.ఏ. జి.కెనడి, ఏ.వో. షేక్. టిప్పుసుల్తాన్, ఏ.ఈ.వో. ఏ.రామచంద్రరావు, ఆర్.ఎస్. కె.సిబ్బంది నాగమణి రైతులు పాల్గొన్నారు.

## జాబ్ కేలండర్‌ను ఆవిష్కరించిన పెడన శాసనసభ్యులు కాగిత



**పెడన, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** పెడన నియోజకవర్గానికి సంబంధించి ఈ ఆర్థిక సంవత్సరం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టబోయే జాబ్ మేళాల వివరాల క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ది.22.10.2024 మంగళవారం శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న జాబ్ మేళా ను పురస్కరించుకుని ఎమ్మెల్యే ను కలిసిన సిబ్బంది తో మాట్లాడుతూ నియోజకవర్గం లోని నిరుద్యోగ యువత ప్రభుత్వం ద్వారా చేపట్టే ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని సూచించారు. దీనితో పాటుగా చదువుకుని ఖాళీగా ఉన్న యువత నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా స్థానిక బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో చేపడుతున్న శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అదనపు నైపుణ్యం సంపాదించుకోవాలని యువతను కోరారు దీనికి సంబంధించి నియోజకవర్గం లో ఉన్న నిరుద్యోగ యువతకు నైపుణ్య, మరియు ఉద్యోగావకాశాలు మెరుగుపరచడానికి చేపట్టవలసిన కార్యక్రమాలు పై తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ రామారావు, కళాశాల లెక్చరర్ పీవీ గిరి, గంగాధర్ తో పాటు నైపుణ్యాభివృద్ధి సంస్థ

## జనసేన జనవాణిని ఆశ్రయించిన విష్ణు ఓవర్సీస్ సంస్థ బాధితులు



**విజయవాడ పశ్చిమ, అక్టోబర్ 15, (ఆంధ్రపత్రిక) :** విష్ణు ఓవర్సీస్ సంస్థ చేతిలో మోసపోయిన తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధితులు జనసేన జనవాణి కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు. బాధితుల నుంచి వినతి పత్రాన్ని స్వీకరించిన అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ బాధితుల పక్షాన హోం మంత్రి వంగలపూడి అనిత తో మాట్లాడి సమస్యను వివరించడం జరిగింది. గ్రామ స్థాయిలో వైసీపీ నేతల ఆక్రమణలపైనా ఫిర్యాదులు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన విజయవాడ నగర నాయకురాలు తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన

## ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చందు జనార్ధన్



**తిరువూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** రాష్ట్రఐటీ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను మంగళవారం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చందుజనార్ధన్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

PARVATHANENI BRAHMAYYA
SIDDHARTHA COLLEGE OF ARTS & SCIENCE
Siddhartha Nagar, Vijayawada-520 010. Website: http://pbsiddhartha.ac.in
An Autonomous college, Affiliated to Krishna University
College with Potential for Excellence-Awarded by the UGC
Reaccredited at the level 'A+' by the NAAC
(Sponsored by: Siddhartha Academy of General & Technical Education, Vijayawada -10)

ADMISSION NOTIFICATION
FOR "B" CATEGORY SEATS IN
POST GRADUDATE PROGRAMMES

Applications are invited from eligible candidates for admission into Post Graduate programmes of M.Sc., Mathematics, Physics, Chemistry, Computer Science and Computational Data Science under Category-B for the academic year 2024-2025.
Application forms can be obtained from the Principal's office between **10.30 AM and 4.00 PM** on all working days from **17.10.2024 to 21.10.2024.** Tuition Fee and processing fee are to be paid for admission as prescribed by APSCHE. All filled-in application forms shall reach the Principal's office on or before **4.00 PM on 22.10.2024.** The selection and admission will be made as per the guidelines of APSCHE.
Vijayawada,
Dt. 15-10-2024
(Sd/-) Principal

## మైలవరం మండలంలో రూ.5 కోట్లతో
# 9692.5 మీటర్ల రహదారుల నిర్మాణం

### మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడి

**మైలవరం, అక్టోబర్ 15: (ఆంధ్రపత్రిక):** మైలవరం మండల వ్యాప్తంగా రూ.5కోట్ల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 9692.5 మీటర్ల పొడవునా 40 రహదారుల నిర్మాణాలు చేపట్టినట్లు స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. మైలవరం మండలంలోని చంద్రగూడెం గ్రామంలో రూ.52 లక్షల వ్యయంతో 1113 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు గారు 'పల్లెపండుగ'లో భాగంగా మంగళవారం భూమిపూజ చేశారు. అంతకుముందు ఆయన మైలవరం, పొందుగల, మోర్సుమిల్లి, పుల్లూరు గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లె పండుగతో గ్రామాలు నూతన శోభను సంతరించుకున్నాయని పేర్కొన్నారు. రహదారుల అభివృద్ధి పనులను శరవేగంతో చేపట్టామని వెల్లడించారు. మైలవరం మండలంలోని చంద్రాలలో 446 మీటర్ల పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.34లక్షలు, గణపవరంలో 464 మీటర్ల పొడవునా 3 రహదారుల నిర్మాణానికి రూ.25.50 లక్షలు, కనిమెర్లతండాలో 165 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.8 లక్షలు, కీర్తిరాయనిగూడెంలో 198 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.10లక్షలు, మర్సుమల్లిలో 722 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ.32.50 లక్షలు, మైలవరం మేజర్ పంచాయతీలో 2964.50 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.1.60 కోట్లు, పొందుగలలో 865 మీటర్ల పొడవునా 4 రహదారుల నిర్మాణానికి రూ.39 లక్షలు, పుల్లూరులో 1050 మీటర్ల పొడవునా 6 రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు, సీతారాంపురం తండాలో 165 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.8 లక్షలు, తోలుకుడులో 376 మీటర్ల



పొడవునా 2 రహదారుల నిర్మాణానికి రూ.19 లక్షలు, వెదురుబీడెంలో 160 మీటర్ల పొడవునా 1 రహదారి నిర్మాణానికి రూ.9 లక్షలు, వెల్వడంలో 1004 మీటర్ల పొడవునా 5 రహదారుల నిర్మాణానికి రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కృష్ణప్రసాదు వెల్లడించారు.
సమస్య తీవ్రతను బట్టి ప్రజల బహిరంగ ప్రజాప్రయోజనాలు, జనసాంద్రత దృష్టిలో ఉంచుకొని నిధులను ఆయా ప్రాంతాల్లో కేటాయించినట్లు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలతో రహదారుల నిర్మాణాన్ని పూర్తి చేయిస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదుకి, మహాకూటమి నాయకులకు ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణమే
# కూటమి ప్రభుత్వ ధ్యేయం



**పెడన అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** పెడన మండలం నందమూరు, జింజెరు, అచ్చివారిపాలెం గ్రామాలలో పల్లె పండుగ కార్యక్రమంలో పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పల్లె పండుగ కార్యక్రమంలో భా గంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికము. రాష్ట్ర వ్యాప్తంగా 4500 కోట్ల నిధులతో ఒకే సారి 30 వేల పనులు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యొక్క స్ఫూర్తితో, అదే విధంగా డిప్యూటి సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టడం జరిగింది. గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దాంట్లో భాగంగా పెడన నియోజకవర్గంలో పెడన మండలం నందమూరు గ్రామంలో 22 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసుకొని పనులకు శంకుస్థాపన చేయడం జరిగింది. జింజెరు గ్రామంలో 5.60 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా అచ్చివారిపాలెం గ్రామంలో 27.00 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి



**బాపట్ల అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము నందు రెవెన్యూ ఇంజనీరింగ్ విభాగాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ విభాగం గురించి చర్చిస్తూ ఇంటి పన్నుల, ఖాళీ స్థలం పన్నులు, నీటి పన్నులు వసూళ్లు వేగవంతం చేయాలని సచివాలయ అడ్మిన్ సెక్రటరీలను ఆదేశించారు. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల విషయమై మాట్లాడుతూ వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు, మొండి బకాయిలను త్వరితగతిన వసూలు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇంజినీరింగ్ విభాగ సిబ్బందితో మాట్లాడుతూ వార్డులలో నీటి సరఫరా విధిగా జరుగుతున్నదో లేదో పర్యవేక్షించి ఏమైనా సమస్యలు ఉంటే మున్సిపల్ ఇంజనీర్ వారికి సమాచారం ఇవ్వాలన్నారు. లీకుల విషయమై అలసత్వం వహించకూడదన్నారు. ఈ సమావేశము నందు మున్సిపల్ ఇంజనీర్ , రెవెన్యూ ఆఫీసర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కోళ్ళు పశువులను సంరక్షించుకోవాలి



**బాపట్ల అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఇళ్లలో పెంచుకొనే కోళ్ళు,గొర్రెలు దొంగతనానికి గురవ్వకుండా సంరక్షించుకోవాలి బాపట్ల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బీ.హరికృష్ణ సూచించారు. ఇటీవల ఇళ్లలో కోళ్ళు,పశువుల దొంగతనాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయన ప్రజలను అప్రమత్తంగా ఉండాలన్నారు. సర్కిల్ పరిధిలో అలా దొంగతనాలు చేస్తున్న వారిపై కేసులు పెట్టామన్నారు. అలాగే గట్టి పోలీసు నిఘా ఉందన్నారు. ప్రజలు కూడా తమ పశు పక్ష్యాదులను దొంగిలించేందుకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా ఉంచాలన్నారు. రాత్రుల్లో వాటిని సురక్షిత ప్రదేశంలో ఉంచాలని కోరారు. గ్రామాల్లో కొత్త వారు,అపరిచితులు గ్రామాల్లో సంచరిస్తే వారిని ప్రశ్నించాలన్నారు. అనుమానం కలిగితే సంబంధిత పోలీసులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయాలనీ కోరారు.

# ప్రకృతి వ్యవసాయం మేలైనది



**బాపట్ల అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ప్రకృతి వ్యవసాయం మేలైనది అని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రోగ్రాం మేనేజర్ పీ. వాణి శ్రీ అన్నారు. మంగళవారం బాపట్ల మండలం నరసాయపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యమంలో ఆమె పాల్గొని రైతులకు పలు సూచనలు అందించారు. ఎరువులు పురుగు మందులు కలుపు మందులు వాడకుండా సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయము చేయుట ప్రాముఖ్యత గురించి విశదీకరించారు. తదుపరి జీవామృతం తయారు చేయించి రైతులకు వివరించారు. అనంతరము కంకట పాలెం గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమము నిర్వహించడమైనది. సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మీ పాల్గొని మేలైన వ్యవసాయ పద్ధతులు గురించి రైతులతో మాట్లా డారు. తరువాత క్షేత్ర సందర్శన చేసి వ్యవసాయంలో చీడ పీడల నివారణ గురించి మెలుకువలు తెలిపారు. అని మండల వ్యవసాయాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

# ఈనెల 17 నుంచి ఏఎన్ యూ దూరవిద్య పరీక్షలు



**గుంటూరు : అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లోని దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా యు.జి, పి.జి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జి రిజిస్ట్రార్ ఆచార్య జి. సింహాచలం తెలిపారు. ఈ మేరకు మంగళవారం పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ దూరవిద్య పరీక్షలను అత్యంత పగడ్బందీగా నిర్వహించాలని, అందుకు కావలసిన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. దూరవిద్య కేంద్రం ఇంచార్జి డైరెక్టర్ ఆచార్య వి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరీక్షలు సజావుగా జరిగేందుకు చీఫ్ సూపరింటెండెంట్ ల సహకారం కీలకమన్నారు. అలాగే దూరవిద్య కేంద్రంకు 10 పీజీ సైన్స్ కోర్సులకు అనుమతి వచ్చిందని త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. దూరవిద్యా కేంద్రం పరీక్షల ఇన్చార్జి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి. రామచంద్రన్ మాట్లాడుతూ దూరవిద్య పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 114 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. యూ .జి ,పి జి పరీక్షలు నిర్వహిస్తున్నామని ఈ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించడానికి కావలసిన అన్ని చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా పరీక్షలు నిర్వహణకు ప్రతి పరీక్ష కేంద్రంలో అబ్జర్వర్, రీజనల్ కోఆర్డినేటర్, ప్రత్యేక స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చీఫ్ సూపరింటెండెంట్ ల వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ కృష్ణవేణి అకడమిక్ కౌన్సిలర్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# బాస్కెట్ బాల్ చాంపియన్షిప్‌లో వివా విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు : అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** వివా ది స్కూల్ గ్రేడ్ 9 విద్యార్థి "బొల్ల సత్యేంద్ర", గ్రేడ్ 6 విద్యార్థి బానాల ఇషాన్లు రామచంద్రాపురం నందు ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 9వ ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్ బాస్కెట్ బాల్ చాంపియన్షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచి గుంటూరు జిల్లా బాస్కెట్బాల్ టీమ్ కాంస్య పతకాన్ని సాధించడంలో కీలక పాత్ర పోషించారని చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. క్రీడలు మానసిక ఉత్తేజాన్ని కలుగజేస్తాయనీ, వివా సంస్థ విద్యతో పాటుగా 9 మంది వ్యాయామ ఉపాధ్యాయులతో అన్ని క్రీడలలో శిక్షణ అందిస్తుందని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి గుర్తింపు దక్కించుకున్న సత్యేంద్ర, ఇషాన్ లను చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, డైరెక్టర్ ఎల్టి కమాండర్ కె.శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, ఐబి సంధానకర్త కె.మాధవి, స్.బి.ఎస్.సి సంధానకర్త జ్యోతి మెట్లా బాస్కెట్ బాల్ కోచ్ టి. అనీల్ కుమార్ అభినందించారు.

# దుర్గామాత ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి గొట్టిపాటి



**బల్లికురవ అక్టోబర్ 15 (ఆంధ్ర పత్రిక) ;** బల్లికురవ మండలంలోని వేమవరం గ్రామస్తులు నిర్వహిస్తున్న శ్రీ దుర్గా మాత ఉత్సవాలకు మంగళవారం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నేతలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గొట్టిపాటి మాట్లాడుతూ.. దస రా నవరాత్రులు పురస్కరించుకొని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకోవడం పుణ్యప్రదం అని, అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనసారా కోరుకున్నట్లు తెలిపారు.

## జర్నలిస్టు పిల్లలకు ప్రవేటు స్కూల్స్‌లో
# 50% ఫీజు రాయితీ కల్పించాలి
### గుంటూరు జిల్లా కలెక్టర్‌కు ఏపీడబ్ల్యూజేఎఫ్ వినతి



**గుంటూరు : అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) ;** ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిస్టు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ లో 50% ఫీజు రాయితీ కల్పించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ గుంటూరు జిల్లా కమిటీ సభ్యులు మంగళవారం గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఐఏఎస్ నీ కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలకు ప్రభుత్వ సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధి ని కాంక్షిస్తూ గౌరవప్రదమైన పాత్రికేయ వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగి ప్రభుత్వ గుర్తింపు పొందిన అక్రిడేషన్ కార్డు కలిగి వివిధ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల లో పనిచేస్తూ చాలిచాలని జీతాలతో ఆర్థికంగా వెనుకబడి సమాజ శ్రేయస్సుకై ముందుకు సాగుతున్న నేపథ్యంలో జర్నలిస్టు పిల్లల భవిష్యత్తు నిమిత్తం వారి యొక్క చదువు కొరకు ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు కట్టి విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత టిడిపి ప్రభుత్వంలో పాత్రికేయుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పిస్తూ జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి అన్ని ప్రైవేటు పాఠశాలలో పాత్రికేయ జర్నలిస్టుల పిల్లలకు 50% డిస్కౌంట్ అందించడం జరిగింది. అయితే గత వైసిపి ప్రభుత్వంలో దీనిని అమలు చేయకపోవడం వల్ల అనేకమంది జర్నలిస్టు మిత్రులు అనేక ఇబ్బందులు ఎదుర్కొని అప్పులు బాధలతో ఇబ్బంది పడుతున్న పడిన సందర్భాలు అనేకం ఈ నేపథ్యంలో నూతన కూటమి ప్రభుత్వంలో జర్నలిస్టు పిల్లల చదువు నిమిత్తం అన్ని ప్రైవేటు పాఠశాలల్లో 50% ఫీజు రాయితీ అందించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా అన్ని ప్రైవేట్ పాఠశాలలకు ఆదేశాలు అందించి జర్నలిస్టుల యొక్క సంక్షేమం కోసం కృషి చేయాలని గుంటూరు జిల్లా కలెక్టర్ కి విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కన్వీనర్ కనపర్తి రత్నాకర్, జిల్లా కమిటీ సభ్యులు పట్నాల సాయి కుమార్, అజయ్ ఇండియన్, శామ్యూల్, వేముల రాజేష్, కొండవీటి పుల్లారావు, మహేష్ వరదల, సుధీర్, సయ్యద్ కరిముల్ల, యం.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జగనన్న కాలనిలో రోడ్లు వేయాలి



**బాపట్ల అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** బాపట్ల పట్టణము జగనన్న కాలనీ వాసుల ఆవేదన అంతా ఇంతా కాదు. ఎంతమంది అధికారులు వచ్చినా మా పరిస్థితి బాగుపడట్లేదు అని కాలనీ లో నివసిస్తున్న ప్రజలు బాధపడుతున్నారు. రోడ్లమీద మోకాలు లోతు నీళ్లు ఉంటున్నాయి. ప్రజలు రాకపోకలకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. వర్షాకాలం వస్తే నడిచే పరిస్థితి లేదు. ఇళ్లల్లో నుంచి బయటికి రావాలంటే మోకాళ్ళ లోతు నీళ్ళల్లో నడవాల్సి వస్తుంది అని ఆవేదన చెందుతున్నారు. వర్షపు నీటితో పాటు పక్కన ఉన్న కాలువల్లో నీళ్లు పొలాలలో నీళ్లు కాలనీలోకి వస్తున్నాయని అక్కడ ప్రజలు వాపోతున్నారు. ఈ నీళ్లల్లో పాములు తేళ్లు విష సర్పాలు ఉన్నాయి అని ఇక్కడ ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మున్సిపల్ కమిషనర్ ఎమ్మెల్యే స్పందించి రోడ్డులు వేసి వర్షపు నీటిని నుంచి విముక్తి కలిగించాలి అని ప్రజలు కోరుతున్నారు. సమస్యలను తీర్చాలని ప్రజలు ప్రాణాలు కాపాడాలని టీచర్స్ కాలనీ వెనకవైపునున్న జగనన్న కాలనీ వాసులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు .

# ఎ.కొండూరు తహశీల్దార్‌కు బదిలీ వచ్చినా మార్చరా!

### ప్రజలకు అందుబాటులో లేని తహశీల్దార్ మాకొద్దు బాబోయ్

**ఎ.కొండూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక)** ఎ.కొండూరు మండల తహశీల్దార్ కు బదిలీ వచ్చి సుమారు నెలరోజులు గడుస్తున్నా జిల్లా కలెక్టర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి, తిరువూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మాజీ ఎంపీపీ వాసం మునియ్య, తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త, మనుబోలు శ్రీనివాసరావు, సిపిఎం మండల పార్టీ కార్యదర్శి జెట్టి వెంకటేశ్వరరావు, ఆరోపించారు. మంగళవారం ఎ. కొండూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎ. కొండూరు తహశీల్దార్ గా పనిచేస్తున్న ఆశయ్య పై ప్రజా ప్రతినిధుల నుండి పలు ఆరోపణలు రావడంతో జిల్లా కలెక్టర్ విచారణ జరిపి సాధారణ బదిలీల్లో భాగంగా తహశీల్దార్ ఆశయ్యను చందర్లపాడు తహశీల్దారుగా నియామక ఉత్తర్వులు పంపి ఉన్నారని తెలిపారు. ఎ.కొండూరు మండల నూతన తహశీల్దార్ గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు పై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు లెటర్ హెడ్ పై స్వయంగా ఫిర్యాదు చేసి విచారణ జరపాలని కోరినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఫిర్యాదు పై విచారణ జరిపిన కలెక్టర్



తహశీల్దార్ ఆశయ్య ను సాధారణ బదిలీల్లో భాగంగా చందర్లపాడు మండలానికి బదిలీ చేసినప్పటికీ విధుల్లో చేరకుండా సెలవు దినాల్లో ఎ.కొండూరు తహశీల్దార్ కార్యాలయంలో రికార్డు పనులు నిర్వహిస్తూ తన సొంత పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎమ్మెల్యే కొలికపూడి లాంటి మచ్చలేని వ్యక్తిపై వ్యక్తిగత ప్రతిష్టకు భంగం వాటిల్లే విధంగా కావాలనే తప్పుడు వ్యాఖ్యలు చేసిన తహశీ ల్దార్ ఆశయ్య ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఎ.కొండూరు తహశీల్దార్ గా చందర్లపాడు తహశీల్దార్ ఎం.పాల్ ను జిల్లా కలెక్టర్ నియామక ఉత్తర్వులు పంపినప్పటికీ ఆయన ఎందుకు వీధుల్లో చేరటం లేదని ప్రశ్నించారు. తహసిల్దార్ ఆశయ్య కార్యాలయ సిబ్బంది పట్ల కూడా దురుసుగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. సాధారణ బదిలీల్లో తహశీల్దార్ ఆశయ్యకు చందర్లపాడు బదిలీ చేసినప్పటికీ జిల్లా కలెక్టర్ ఎందుకు తాత్స ర్యం చేస్తున్నారని, ఇప్పటికైనా వివాదాస్పదంగా మారిన తహశీల్దార్ ఆశయ్య ను వెంటనే బదిలీ చేసి మండల ప్రాంత ప్రజలకు, రైతులకు, విద్యార్థులకు, అందుబాటులో ఉండే తహశీల్దార్.ను నియమించాలని నాయకులు జిల్లా కలెక్టర్ కు ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు.స

ఆంధ్రపత్రిక
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక -1914
పల్నాడు జిల్లాకు విలేకరులు కావలెను
చిలకలూరిపేట, చిలకలూరిపేట టౌన్, చిలకలూరిపేట రూరల్, చిలకలూరిపేట అర్బన్, నాదెండ్ల, ఎడ్లపాడు, కారంపూడి, పిడుగురాళ్ల, నూజెండ్ల, మాచర్ల, సత్తెనపల్లి
అన్ని నియోజకవర్గ, మండలాలకు విలేకరులు కావలెను
ఆసక్తి గల వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
CELL NEMBER : 8639287624, 9849998069
EMAIL : ANDHRAPATRIKADAILY@GMAIL.COM

# ఎపిని గాడిలో పెడతాం..

(మొదటిపేజీ తరువాయి)

తయారీ అమ్మకాన్ని దగ్గర పెట్టుకుని జగన్ అడ్డంగా దోచుకున్నాడని ఆయన తీవ్రంగా విమర్శించారు. లిక్కర్‌లో 40 వేలకోట్లు దోచు కున్నా రని, 60 రూపాయలు వున్న క్వార్టర్ బాటల్ 250కి అమ్ముకున్నాడని విమర్శించారు. రాజమండ్రిలో మంత్రి అచ్చెంనాయుడు మీడి యాతో మాట్లాడుతూ.. 90వేల దరఖాస్తులు మద్యం కోసం వస్తే 1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను సర్వ నాశనం చేశారన్నారు. ఇసుక రీచ్‌లు బుధవారం నుంచి మొదలవుతాయని మంత్రి అచ్చెన్నా యుడు వెల్లడించారు. పది రోజుల్లో ఇసుక సమస్య తీరు తుందన్నారు. నేరుగా ఇసుకను రీచ్‌లో నుంచే కొనుగోలు చేసే విధంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇసుకను జగన్ గుప్పెట్లో పెట్టుకుని దోచు కున్నాడని ఆరోపించారు. 120రోజుల్లో పాలనలో కూటమి ప్రభుత్వం ఓ నమ్మకాన్ని కల్పించిందని అన్నారు. వర్షాల వల్ల ముంపునకు గురైతే విజయవాడలో బాధితులకు 15 రోజుల్లోనే పరిహారం ఇచ్చా మని గుర్తు చేశారు. ఒక ప్రణాళిక బద్దంగా పని చేసి ఉభయ గోదావరి జిల్లాలను అభివృద్ధి చేస్తా మన్నారు. కూటమి ప్రభుత్వం 120 రోజులు అయ్యింది. వెంటిలేటర్ మీద నుంచి ఆక్సిజన్ పీల్చుకునే స్థాయికి వచ్చామన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలను జగన్ సర్వ నాశనం చేశారని ఆరోపించారు. నాలుగు మాసాల్లో హామీలు నెరవేరుస్తూ ముందుకు వెళుతున్నామని అన్నారు పోలవరం ప్రాజెక్టుకు 2500 కోట్లు వచ్చాయని, పోలవరం 2027కు పూర్తి చేస్తామని వెల్లడించారు. అమరావతిలో నవంబర్‌లో పను లు మొదలు పెడుతున్నామని ప్రకటించారు.

# అత్తా కోడళ్లపై సామూహిక అత్యాచారం కేసు..

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.మంగళవారం రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్ పబ్లిసిటీ సెల్లో డి.జి.పి. ద్వారకా తిరుమలరావు, లా అండ్ ఆర్డర్ ఐ.జి. శ్రీకాంత్ తో కలసి ఆమె పాత్రికేయులతో మాట్లా డుతూ.. సత్యసాయి జిల్లాలో అత్తా కోడళ్ళపై అత్యాచారం చేసిన ఘటనలో 48 గంటల్లో నిందితులను పోలీసులు పట్టుకు న్నారని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. పోలీ సులు సమర్థంగా పనిచేసి నిందితులను పట్టుకున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఘటనలో నిందితులకు వేగంగా శిక్ష పడాలని ఆదేశాలు జారీ చేశారని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ దీనిపై విచారణ కోసం కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని, ఇందులో ప్రజల. భాగస్వామ్యం కూడా కోరుతున్నా మన్నారు. తమ ఇళ్ల వద్ద, వ్యాపార వాణిజ్యం సముదా యాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసు శాఖకు అనుసంధానం చేస్తే నేర నియంత్రణ సాధ్యం అవుతుందన్నారు. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్‌లు కూడా ఉన్నాయని, వాటిని వినియోగించి నేర నియంత్రణకు సహక రించాలని హోంమంత్రి అనిత కోరారు. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. సత్యసాయి జిల్లాలో జరిగిన అత్యాచార ఘటనలో అత్యంత వేగంగా విచారణ కోసం దొరికిన 5 గురు నిందితుల్లో ఒకరిపై 37 కేసులు ఉన్నా యని, అతనిపై అత్యాచార ఆరోపణలు కూడా ఉన్నాయని, అందుకే త్వరితగతిన విచారణకు ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నా మని తెలిపారు.

# ఎపిలో మద్యం పాలసీ ఖరారు

(మొదటిపేజీ తరువాయి)

డ్రగ్స్ రిహాబిలిటేషన్ సెస్ విధిస్తూ జీవో జారీ చేసింది. మద్యంపై రెండు శాతం సెస్ విధించింది.మద్యం ల్యాండెడ్ రేట్లపై సెస్ విధించేలా ఉత్తర్వులు జారీ చేసింది. సెస్ ద్వారా సుమారు రూ. 100 కోట్ల ఆదా యం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. సెస్ ద్వారా వచ్చిన నిధులను డ్రగ్స్ నియంత్రణ, రిహా బిలిటేషన్ సెంటర్లకు ప్రభుత్వం వినియోగించనుంది. సోమవారం మద్యం షాపులను లాటరీ విధానం ద్వారా కేటాయించిన సంగతి తెలిసిందే. ఇక రేపటి నుంచి కొత్త మద్యం పాలసీ అమల్లోకి రానుంది. తాజా నిర్ణయం ప్రకారం.. అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద చిల్లర కా కుండా తదుపరి 10 రూపాయలకు పెంచుతూ సవరణ చేశారు. అంటే ఒకవేళ మద్యం బాటిల్ ఎమ్మార్పీ ధర రూ.150.50 కనుక ఉంటే.. దానిని రూ.160కి పెంచేలా అదనపు ప్రివిలేజ్ ఫీజు ఉంటుంది. విదేశీ మద్యం బాటిళ్లపై అదనపు ప్రివిలేజ్ ఫీజు కింద ఎమ్మార్పీ ధరలో చిల్లర కాకుండా.. తదుపరి పది రూపాయలకు పెంచారు.

# నేడు ఎపి కేబినెట్ సమావేశం

(మొదటిపేజీ తరువాయి)

రుణాల రీషెడ్యూల్లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై కేబినెట్లో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకోనుంది. 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 కొత్త పోస్టుల భర్తీ ప్రతిపాదనపై మంత్రి వర్గం చర్చించ నుంది.రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణకు కేబినెట్ ముందుకు ప్రతిపాదన రానుంది. దేవాలయాల పాలక మండలిని 15 మంది నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి కేబినెట్ నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మ ణులను సభ్యులుగా నియమించే అంశంపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.దేవాలయాల్లో ఛైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చే ఛాన్స్ ఉంది. దీపావళి నుంచి ప్రభుత్వం ఇచ్చే ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పథకంపై చర్చించనున్నట్లు తెలిసింది.

# ఎపిలో ప్రజలకు సేవ చేయలేరా

(మొదటిపేజీ తరువాయి)

సమాచారం. రాష్ట్ర పునర్విభజన సందర్భంగా జరిగిన కేటాయింపుల ప్రకారం ఆయా రాష్ట్రాలకు వెళ్లాలంటూ ఈ నెల 9న కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధి కారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఎ.వాణీప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి.సృజనలు కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ చేపట్టిన క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసినట్టు సమాచారం. ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవ చేయాలని మీకు లేదా? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం గైడ్‌లైన్స్‌లో ఉందా? అని క్యాట్ ప్రశ్నిం చింది. వన్ మ్యాన్ కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరఫు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫార్సుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీ చేసే ముందు కమిటీ నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పేర్కొన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయడంతో పాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లో నే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, ఆమ్రపాలి, వాణీప్రసాద్, రొనాల్డ్‌రాస్‌లు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. ప్రస్తుతం ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీ చేయాలని, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దు చేయాలని పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు.

# కల్తీ నెయ్యి వ్యవహారం..

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. కల్తీ నెయ్యి కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను సుప్రీంకోర్టు అనుమానించలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. సిట్ సభ్యులుగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డీఐపీ గోపీనాథ్ జెట్టి పేర్లను పంపామని తెలిపారు.తెదేపా కేంద్ర కార్యాలయం, గన్నవరం పార్టీ ఆఫీస్‌పై దాడి కేసులతో పాటు మరో రెండు కేసులను సీఐడీకి బదిలీ చేసినట్లు డీజీపీ తెలిపారు. వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందన్నారు. ఓ కేసులో గుంటూరు జిల్లా ఎస్పీ దీన్ని జారీ చేశారని చెప్పారు.

# ఎన్నికల్లో ఉచిత హామీలు..

(మొదటిపేజీ తరువాయి)

పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం మంగళవారం విచారణ చేపట్టింది. తాజా పిటిషన్‌పై స్పందన తెలపాల్సిందిగా కేంద్రం, ఇసిలను ఆదేశించింది.ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించేలా సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా ఇసిని ఆదేశించాలని న్యాయవాది శ్రీనివాసన్ పిటిషన్‌లో కోరారు. నియంత్రణలేని ఉచిత హామీలతో ప్రభుత్వ ఖజానాపై గణనీయమైన, లెక్కించలేని ఆర్థిక భారం పడుతుందని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఓట్లు పొందిన అనంతరం.. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నేరవేర్చేలా నిర్ధారించడానికి ఎలాంటి యంత్రాంగం లేదని తెలిపారు.ఇదే అంశంపై గతంలో వచ్చిన పిటిషన్‌లను కూడా సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌తో జత చేసింది. న్యాయవాది, పిటిషన్‌దారు అశ్విని ఉపాధ్యాయ తరపు సీనియర్ న్యాయవాది విజయ హన్సారియా ఈ అంశంపై అత్యవసర విచారణ కోరడంతో ..ఉచిత హామీలకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌లన్నింటినీ విచారణ కోసం జాబితా చేసేందుకు సుప్రీంకోర్టు గతంలో ఆమోదించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కోసం ఉచిత హామీలను ప్రకటిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే రాజకీయ పార్టీల ధోరణి ప్రజాస్వామ్య విలువల మనుగడకు పెనుముప్పుగా పరిణమించడమే కాకుండా రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తోందని పిల్ పేర్కొంది. ఈ అనైతిక పద్ధతి అధికారంలో కొనసాగేందుకు ప్రభుత్వ ఖజానా నుండి ఓట్లరకు లంచాలు ఇవ్వడం లాంటిదని తెలిపింది. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ఈ పద్ధతిని వ్యతిరేకించాలని స్పష్టం చేసింది. ఎన్నికల గుర్తులు (రిజర్వేషన్ మరియు కేటాయింపు) ఆర్డర్ 1968లో రాజకీయ పార్టీ ఎన్నికల ముందు ప్రభుత్వ ఖజానా నుండి అసంబద్ధమైన ఉచిత హామీలు చేయకూడదు అనే నిబంధనను చేర్చేలా ఇసిని ఆదేశించాలని కోరింది. ఈ హామీలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 14తో సహా అనేక ఆర్టికల్‌లను ఉల్లంఘించినట్లు ప్రకటించాలని సుప్రీంకోర్టును కోరింది.

# ఆత్మనిర్భర్‌లో భాగంగా..డేటా సెంటర్లు



(మొదటిపేజీ తరువాయి)

ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండా లని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుం దన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగం లోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొ న్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహిం చాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి సింధియా దేశీయ టెలికాం గురించి మాట్లాడారు. భారత్‌లో టెలికాం అనేది కేవలం వినోద మాధ్యమం కాదని బ్యాంకింగ్ సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కీలకమైన సమాచారం, గ్లోబల్ కమ్యూనిటీతో కనెక్ట్ అయ్యే సదుపాయాల కోసం వేగంగా విస్తరించిందన్నారు. 5జీ నెట్‌వర్క్ వేగంగా విస్తరిస్తోందన్నారు. స్పామ్ కాల్స్ పెరుగుతున్న తరుణంలో వీటి నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రముఖ వ్యాపారవేత్త కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు.

# బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

**భారత్‌పై ఆంక్షలకు వెనకాడమంటూ ప్రేలాపనలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్ 15 :** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చ గొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సం బంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూఢిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూఢిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్‌కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్‌ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబ ంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్‌తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నా రంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థా నీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బaసతినీబీబ ఇaసతిపతినిజీ జీఇaబితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు. కెనడాలోని దక్షిణాసియా కమూనిటీని ముఖ్యంగా ప్రో ఖలిస్థానీలను భారత ఏజెంట్లు లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ నేర కార్యకలాపాల్లో బిష్ణోయ్ గ్రూప్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు తమకు సమాచారం అం దిందన్నారు. ఈ గ్యాంగ్‌కు భారత ప్రభుత్వ ఏజెంట్లతో సంబంధాలు ఉన్నట్లు తాము విశ్వసిస్తున్నామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే, ఈ ఆరో పణలకు ఒట్టావా ఎలాంటి ఆధారాలను చూపకపోవడం గమనార్హం.

# 18న ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలతో బాబు సమావేశం

**అమరావతి, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** తెలుగుదేశం ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భేటీ కానున్నారు. ఈనెల 18న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం కానున్న సీఎం.. పార్టీ బలోపేతం, సభ్యత్వం, ప్రభుత్వ విధానాలపై చర్చించనున్నారు. మద్యం, ఇసుక వ్యవ హారాలలో ఎమ్మెల్యేల జోక్యం చేసుకోవడంపై కూడా ముఖ్యమంత్రి సీరి యస్‌గా ఉన్నట్లు సమాచారం.అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీపరంగా ఎమ్మెల్యేలతో తొలిసారిగా చంద్రబాబు భేటీ అవుతున్నారు. అలాగే ఎమ్మెల్సీ ఎన్నికలపై కూడా ఎమ్మెల్యేలకు దిశానిర్దేశర చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయి ంచారు. ఈ క్రమంలో సమావేశానికి సంబంధించి ఎజెండాను పార్టీ కేంద్ర కార్యాలయం తయారు చేస్తోంది. కొంతమంది ఎమ్మెల్యేలు నియోజకవర్గాలలో చేస్తున్న దందాలపై కూడా సీఎం చంద్రబాబు వార్నింగ్ ఇవ్వనున్న ట్లు తెలుస్తోంది. మద్యం దుకాణాలను దక్కించుకునేందుకు... దరఖాస్తుల దాఖలు దశలోనే పలువురు ఎమ్మెల్యేలు జోక్యం చేసుకున్న సంగతి తెలిసిందే. మద్యం దుకాణాల కోసం లక్ష దరఖాస్తులు వస్తాయని, తద్వారా రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని మొదట అంచనా వేశారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదట్లో చాలా స్వల్ప సంఖ్యలో దరఖాస్తులు అందాయి. దీనిపై ఎక్సైజ్ శాఖలోనూ ఆందోళన వ్యక్తమైంది. జిల్లాల వారీగా జరుగుతున్న దందాలు, నాయకులు ఎలా జోక్యం చేసుకుంటున్న తీరును సూటిగానే వివరించింది. దీనిపై సీఎం కార్యాలయం తీవ్రంగా స్పందించింది. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకుని, దరఖాస్తులను అడ్డుకుంటున్న వారికి వ్యక్తిగతంగా ఫోన్లు చేసి గట్టిగా హెచ్చరించింది. నేరుగా సీఎం కార్యాలయం నుంచి హెచ్చరికలు రావడంతో ఎమ్మెల్యేలు వెనక్కి తగ్గారు. మరోవైపు ఎక్సైజ్ శాఖ కూడా దరఖాస్తుదారులకు ఆన్‌లైన్‌లో ఎక్కువ వెసులు బాటు కల్పించింది. సమాచారం కోసం ఎక్సైజ్ ఆఫీసుల చుట్టూ తిరిగే పనిలే కుండా మొత్తం వివరాలను ఆన్‌లైన్‌లో పెట్టింది. దీంతో దరఖాస్తుల సంఖ్య క్రమక్రమం పెరిగింది. మరోవైపు కొత్త మద్యం షాపుల వ్యవహారంలో తల దూర్చవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఇదివరకే హెచ్చ రించారు. ప్రభుత్వం పారదర్శకంగా కొత్త షాపులను ఏర్పాటు చేస్తోంది

# ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదరింపు

(మొదటిపేజీ తరువాయి)

విమానయాన సంస్థ వెల్లడించింది. దిల్లీ-షికాగో మధ్య నడిచే ఎయి రిండియా విమానం ఏఐ127 మంగళవారం దిల్లీ నుంచి బయలుదేరింది. ఈ క్రమంలోనే విమానానికి భద్రతా ముప్పు పొంచి ఉందంటూ ఆన్‌లైన్‌లో ఓ పోస్టు కనిపించింది. ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని కెనడాలోని ఇకాలూట్ ఎయిర్‌పోర్టుకు మళ్లించినట్లు ఎయిరిండియా పేర్కొంది. భద్రతా నిబంధనల ప్రకారం విమానంతోపాటు ప్రయాణికులందరినీ క్షుణ్ణంగా తనిఖీ చేస్తామని తెలిపింది. ఈ పక్రియ పూర్తయ్యే వరకు ప్రయాణికులకు సహాయం చేసేందుకు అక్కడి ఎయిర్‌పోర్టు విభాగాలన్నింటినీ అప్రమత్తం చేశామని, అనంతరం తిరిగి వారి ప్రయాణం కొనసాగుతుందని ఎయిరిండియా ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంగళవారం తెల్లవారుజామున దిల్లీ నుంచి బయలుదేరిన ఈ విమానం అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 7గంటలకు షికాగో చేరుకోవాల్సి ఉంది. ఆన్‌లైన్ ట్రాకింగ్ ప్రకారం ప్రస్తుతం ఆ విమానం ఇంకా కెనడాలోని ఎయిర్‌పోర్టులోనే ఉన్నట్లు సమాచారం.

# నటి జెత్వానీ కేసు..

(మొదటిపేజీ తరువాయి)

పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యర్థించారు. కేసు డిస్పోజ్ అయ్యే వరకు పోలీస్ అధికారులకు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులు అమలయ్యే విధంగా చూడాలని పిటిషనర్‌ల తరపున న్యాయవాదులు అభ్యర్థించారు. ఈ అంశాలను నోట్ చేసు కున్న న్యాయస్థానం.. కేసు తదుపరి విచారణను ఈనెల 23కు వాయిదా వేసింది. కాగా.. నటి జెత్వానీ కేసు విచారణను సీఐడీకి అప్పగిస్తూ ఇటీవల డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును విజయవాడ పోలీసులు దర్యాప్తు చేయగా... సీనియర్ పోలీసు అధికారులు నిందితులుగా ఉండటం, ముంబై లింక్‌ల నేపథ్యంలో సీఐడీకి అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ కేసులో ఇప్పటికే ప్రథమ నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇందులో నిందితులుగా ఉన్న అప్పటి విజయవాడ సీపీ క్రాంతి రాణా, డీసీపీ విశాల్ గున్ని, దర్యాప్తు అధికారి సత్యనారాయణ ముందస్తు బెయిల్ కోసం హైకోర్ట్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. వైసీపీ హయాంలో జెత్వానీపై కుక్కల విద్యాసాగర్ ఫిర్యాదు చేయగా.. దాని ఆధారంగానే విమానంలో వెళ్లి మరీ ఆమెను విజయవాడకు తీసుకొచ్చారు. దీంతో తప్పుడు కేసు పెట్టి, అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేశారని జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుక్కల విద్యాసాగర్ ఇచ్చిన తప్పుడు ఫిర్యాదు ఆధారంగా తనపై అన్యాయంగా కేసు పెట్టి, తల్లిదండ్రులను అరెస్టు చేశారని పోలీసులకు నటి జెత్వానీ ఫిర్యాదు చేశారు. పారిశ్రామికవేత్తపై తాను పెట్టిన కేసును వెనక్కి తీసుకునేలా చేసేందుకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారని, ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఆగమేఘాల మీద ముంబై వచ్చి తనతో పాటు తల్లిదండ్రులను అరెస్టు చేయడం కుట్రలో భాగమేనని ఆమె పేర్కొన్నారు. పీఎస్ఆర్ ఆంజనేయులు నేతృత్వంలోనే తనను అక్రమంగా నిరబంధించారని ఆమె పేర్కొన్నారు. తన పూర్వాపరాలు, ముంబైలో తన నివాసం తదితర అంశాలపై విశాల్ గున్ని ద్వారా ఆరా తీయించారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. జెత్వానీ ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించిన పోలీసులు కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించారు. కేసు పెట్టిన విషయాన్ని తెలుసుకున్న అతడు పరారవడంతో పోలీసులు ముమ్మరంగా గాలించి గత నెలలో విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. డెహ్రాడూన్‌లో విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడ 4వ ఏసీఎంఎం జడ్జి ముందు పోలీసులు హాజరుపరచారు. ఇక.. ఇదే కేసులో ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్ గున్నీ కూడా కీలకంగా ఉన్నారని తేలింది. పలు సెక్షన్ల కింద పోలీసులు కేసు పెట్టారు. అలాగే ఈ వ్యవహారాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం.. ఈ ముగ్గురు ఐపీఎస్ అధి కారులపై సస్పెన్షన్ వేటు వేసింది.

# మహారాష్ట్ర,జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

(మొదటిపేజీ తరువాయి)

ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడ త ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరు గుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బీజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియా బాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరి గిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజ కవ ర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజే పీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్య మంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

**- రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం రేవంత్**



**వికారాబాద్,అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమం లో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు సిఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు.

## నవంబర్ 13న వయనాడ్ ఉపఎన్నిక

**న్యూఢిల్లీ,అక్టోబరు 15 :** లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ రాజీనామా నేపథ్యంలో వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. నవంబర్ 13వ తేదీన ఈ లోక్‌సభ నియోజకవర్గ ఉప ఎన్నికను నిర్వహించనున్నట్లు సీఈసీ వెల్లడించింది. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ మంగళవారం న్యూఢిల్లీలో ప్రకటించారు. అదే సమయంలో దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని అసెంబ్లీ, లోక్‌సభ ఉప ఎన్నికల షెడ్యూల్‌ను సైతం ఆయన విడుదల చేశారు. ఆ క్రమంలో నవంబర్ 13వ తేదీన వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలి పారు. రాహుల్ రాజీనామా నేపథ్యంలో ఆయన సోదరి ప్రియాంక అక్కడి నుంచి పోటీ చేస్తారని పార్టీ ఇప్పటికే ప్రకటించింది.

## పల్లెల్లో మళ్లీ వెలుగులు

(మొదటిపేజీ తరువాయి)

మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆయన అభి నందించారు. రూ.4,500 కోట్లతో చేస్తున్న అభి వృద్ధి పనులు గ్రామాల్లో ఉపాధి కల్పిస్తూ, పల్లెల్లో మళ్లీ వెలుగులు తెస్తున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టి గ్రామాల్లో సంతోషం నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.

## ఏఐపై అతిగా ఆధారపడొద్దు

(మొదటిపేజీ తరువాయి)

వచ్చినప్పటికీ వాటి వల్ల ఆర్థిక స్థిరత్వానికి రిస్కు లు కూడా పొంచి ఉన్నాయని ఆర్‌బీఐ నిర్వహి ంచిన సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన చెప్పారు.ఏఐ వినియోగం అతిగా పెరిగే కొద్దీ సైబర్‌దాడులు, డేటా ఉల్లంఘనలు వంటి రిస్కులు కూడా పెరిగే అవకాశం ఉందని వివరిం చారు. అంతే గాకుండా, ఏఐ పారదర్శకంగా ఉండకపోవడం వల్ల, నిర్ణయాలు తీసుకునే ప్రక్రి యను ప్రభావితం చేసే అల్గారిథంలను ఆడిట్ చేయడం లేదా అన్వయించుకోవడం కూడా కష్టతరమవుతుందని దాస్ చెప్పారు. దీనితో మార్కెట్లలో అనూహ్య పరిస్థితులు నెలకొనే అవ కాశం ఉందని ఆయన పేర్కొన్నారు. డిజిటలీ కరణతో మనీ ట్రాన్స్‌ఫర్ ఎంత వేగంగా క్షణాల వ్యవధిలో జరుగుతోందో అంతే వేగంగా సోషల్ మీడియా ద్వారా వదంతులు కూడా వ్యాప్తి చెందుతున్నాయని, ఇలాంటివి లిక్విడిటీపరమైన ఒత్తిళ్లకు దారి తీసే అవకాశం ఉందని దాస్ చెప్పారు. ఈ నేపథ్యంలో రిస్కులను సమర్థంగా ఎదుర్కొనేందుకు బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థ లు తగిన చర్యలు తీసుకోవాలని, అప్రమ త్తంగా ఉండాలని సూచించారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలి

## ❖ కలిసికట్టుగా కృషిచేసి గెలిపించాలి ❖ మంత్రులు, ఉమ్మడి కూటమి నాయకుడు పిలుపు





**రాజమహేంద్రవరం అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి కూటమి ఘన విజయం సాధించినట్లే ఇప్పుడు జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా ప్రతిష్టాత్మకంగా తీసుకుని కలిసికట్టుగా కృషిచేసి గెలిపించాలని రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి కూటమి నాయకుడు పిలుపు నిచ్చారు. రాజమండ్రి మంజీరా సరోవర్ హెూటల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఉమ్మడి తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు ఎన్డీయే పక్షాన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వివిధ శాఖ మంత్రులు, ఉమ్మడి గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యేలు, మంత్రులు, మాజీ మంత్రులు, మాజీఎమ్మెల్యేలు,మాజీ ఎమ్మెల్సీలు హాజరయ్యారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తో పాటు మంత్రికందులు దుర్గేష్, నిమ్మల రామానాయుడు హాజరయ్యారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ఇతర ఎన్ డి ఏ కూటమి నేతలు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ త్వరలో జరగబోయే పుట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలిపించుకుంటాం.మొన్న జరిగిన ఎన్నికల్లో ఉపయోగ గోదావరి జిల్లాల్లో 34 కి 34 అసెంబ్లీ నియోజకవర్గాలు 5 పార్లమెంట్ ని ఏ రకంగా అయితే గెలుచుకున్నామో అది స్ఫూర్తితో ముందుకెళ్తాం. అదే తీర్పుని రేపు జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజలు గెలిపించబోతున్నారు.బ్రిటిష్ వారి పాలన కంటే దుర్మార్గమైన పాలన గత ఐదు సంవత్సరాల్లో ప్రజలు ఇబ్బందులు పడ్డారు...హిట్లర్ ముషారప్.. ముసోలిని ఇలాంటి పాలన గతంలో జరిగింది..ఏ అంటే అమరావతి పీ అంటే పోలవరం అన్నట్టుగా గతంలో పాలన సాగింది.... ఇదంతా ప్రజలు మర్చిపోలేదు. గతంలో రైతు వ్యతిరేక విధానాలు కొనసాగాయి రైతులు క్రాఫ్ హాలీడే దిశగా గతంలో ముందుకు వెళ్లారు. గత వైసిపి పాలనలో ఆనందంగా ఉండడానికి బాధపడడానికి కూడా చాలా ఇబ్బంది పడేవారు వాటి నుంచి పూర్తిగా విముక్తి పొందాం. గోదావరి జిల్లాలో ప్రజాభిప్రాయం ఏ దిశగా ఉంటే రాష్ట్రంలో కూడా పాలనాదిసికే కొనసాగుతుంది ఆ సెంటిమెంట్ తోనే గోదావరి జిల్లాల ప్రజలందరూ కూటమి అభ్యర్థులను గెలిపించారు. త్వరలో జరగబోయే గ్రేట్ జెడ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మరోసారి ప్రజా ప్రభుత్వానికి గెలిపించబోతున్నారు.తూర్పుగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నన్ను నియమించారు... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక ధాన్యకారంగా పేరు వచ్చిందంటే గోదావరి జిల్లాలు. అలాంటి గోదావరి జిల్లాలో తూర్పుగోదావరి జిల్లాకు అటు రాయలసీమకు ఇంచార్జ్ మంత్రిగా నియమించడం చాలా సంతోషం. గతంలో జగన్మోహన్ రెడ్డిని రాయలసీమ బిడ్డని రాయలసీమకు అన్యాయం చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చం నాయుడుమాట్లాడుతూ త్వరలో జరగబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేశాం... త్వరలో ఓటర్ నమోదు కార్యక్రమాలు జరుగుతాయి. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రాష్ట్రం వెంటిలేటర్ మీద ఉంది. నరేంద్ర మోడీ సహాయంతో ఈ నాలుగు నెలల్లో సహాయం అందిస్తూన్నారు.. కాబట్టి వెంటే లీడర్ నుంచి ఆక్సిజన్ తీసుకునే స్థాయికి వచ్చింది. పోలవరం ప్రాజెక్ట్ ను మళ్లీ దారిలో పెట్టి కేంద్ర ప్రభుత్వం సహాయం తీసుకుంటున్నాం 12వేల 500 కోట్ల రూపాయలు విడుదల చేయించాం.రాష్ట్రానికి అమరావతి రాజధాని లేదు. రాష్ట్ర రాజధానినీ చిన్న బిన్నం చేశారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థికంగా 15వేల కోట్లు తీసుకొచ్చాం.. రేపు నవంబర్ నుంచి శరవేగంగా టెండర్లను పిలిచి పనులు ప్రారంభించబోతున్నాం. లిక్కర్ పాలసీపై జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు పిచ్చికుక్కలు వాగుతున్నారు. గతంలో నాసిరకమైన లిక్కర్ ప్రజలకు ఇచ్చి ప్రాణాలతో ఆడుకున్నారు... 60 రూపాయల కోటర్ బాటిల్ 250 రూపాయలు చేశారు. ఇప్పుడు బ్రహ్మాండమైన లిక్కర్ పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. లిక్కర్ టెండర్లలో 90 వేల అప్లికేషన్ల 18వందల కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. వారం పది రోజుల్లో ఇసుక సమస్య తీరబోతుంది.. ఏపీ మొత్తంలో గతంలో జగన్ సొంత సంస్థలకు ఇసుక విధానం ఇచ్చాడు. ఇసుకలో ప్రభుత్వానికి ఆదాయం లేకుండా చేశాడు. ఇప్పుడు కూటమే ప్రభుత్వంలో 120 రోజుల్లో ప్రజలకు ఒక నమ్మకాన్ని కలిగించాం.26 రోజుల్లోనే విజయవాడ ముంపులో ఉన్న ఇంటికి నష్టపరిహారం చెల్లించాం.... దీన్ని కూడా సిగ్గు లేకుండా ప్రతిపక్షం ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతుంది.గతంలో ఈ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టలేక చాలామంది రాష్ట్రం వదిలి వెళ్లిపోయారు.... ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారు.జగన్ లాంటి వ్యక్తి రాజకీయాలకు అనర్హుడు. ఈ సందర్భంగామంత్రి కందులు దుర్గేష్ మాట్లాడుతూత్వరలో జరగబోయే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలకు కూటమినేతలంతా కలిసి వ్యవహారచన చేసాము. ఖజానా మొత్తం కొల్లగొట్టి ఖాళీ చేసి వెళ్ళిపోయిన గత ప్రభుత్వ అవశేషాలుగా కనిపిస్తూనే ఉన్నాయి. చేతిలో డబ్బులు లేకపోయినా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నాం.. సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నాం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి వైపు సంక్షేమ వైపు వెళ్తుంది... గత ప్రభుత్వం నియంత ప్రభుత్వంగా ఉంది.పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని కచ్చితంగా గెలిపించుకుంటామాన్నారు.



## వీఆర్ఓచే వృద్ధులకు చీరలు పంపిణీ



**కోరుకొండ, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామంలో వీఆర్వో దారా ధర్మరాజు మంగళవారం వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. కోటికేశవరం వీఆర్వోగా పని చేస్తూ, ఇటీవల గోకవరం మండలం కామరాజుపేట ధర్మరాజు బదిలీ అయ్యారు. ఇప్పటికే కోటికేశవరం నుంచి ఆయన రిలీవ్ అయ్యారు. ఈసందర్భంగా కోటికేశవరం గ్రామంలోని పేదలైన వృద్ధులను ఎంపిక చేసి వారికి ధర్మరాజు చీరలు అందజేశారు. తన విధి నిర్వహణలో సహకరించిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బుచ్చింపేట జగన్నాధపురంలో పొలం పిలుస్తోంది




**కోరుకొండ, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక) :** కోరుకొండ మండలం బుచ్చంపేట జగన్నాధపురం గ్రామాలలో మంగళవారం వ్యవసాయాధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు హాజరై, రైతులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్ పంట సాగుకు సంబంధించి అధిక వర్షాలు, వరద ముంపు, పంటలకు సోకే తెగుళ్లపై వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు రైతులు తమ పంటను కాపాడుకునే విషయంలో పాటించవలసిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు అందించారు.

ఈకార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మానుకొండ శ్రీనివాస్, కోరుకొండ వ్యవసాయశాఖ సబ్ డివిజన్ ఏడిఏ బికే మల్లికార్జునరావు, డి ఆర్ సి ఏ డి ఏ ఎస్ జె రామలక్ష్మి, అగ్రి ల్యాబ్ వ్యవసాయఅధికారి రామతులసి, మండల వ్యవసాయాధికారి గౌరీదేవి , వి ఏ ఏ లు, అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 17న డయల్ యువర్ డిపో మేనేజర్

**అమలాపురం అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక) :** అమలాపురం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రయాణీకు లకు అందిస్తున్న సేవలపై ఈనెల 17న డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అమలాపురం డిపో మేనేజర్ చల్లా. సత్యనారాయణ మూర్తి తెలిపారు.ఉదయం 11 నుండి 12 వరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు ప్రయాణికులు తమ సలహాలు సూచనలను 9581932678 సెల్ నెంబర్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చునని ఆయన తెలిపారు అమలాపురం డిపో పరిధి లోని ప్రయాణికులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చింతూరు:ప్రాజెక్ట్ ఆఫీసర్ టీచర్ అయిన వేళ

### ప్రాజెక్ట్ ఆఫీసర్ టీచర్ అయిన వేళ

### జడ్ పి హై స్కూల్ ను ఆకస్మిక తనకి నిర్వహించిన ఐటిడిఎ పిఓ.



**చింతూరు అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** చింతూరు జిల్లా పరిషత్ హైస్కూల్ ను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అపూర్వ భరత్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖి నిర్వహించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సలహాలు సూచనలు ఇవ్వడం ఇందులో భాగంగా కొద్దిసేపు టీచర్ గా విద్యార్థులకు పాఠాలు బోధించి ప్రశ్నలు అడిగి సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించి తన పెన్ను బహుమతిగా ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు క్రికెట్ కిట్ ఇస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. బాలకృష్ణ,ఉపాధ్యాయులు రమేష్,సుబ్బయ్య, పెంటమ్మ,భద్రయ్య, రత్తయ్య,రాజు, నాగరాజు ,జయ, మహాల క్ష్మీ , మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## షిరిడి సాయిబాబా ఆలయంలో సహస్ర గులాబీ అర్చన

### కోరుకొండలో దాతల సహకారంతో విశేష అన్నదానం



కోరుకొండ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) : షిరిడి సాయిబాబా 106వ సమాధి మహోత్సవంలో భాగంగా కోరుకొండ పెట్రోల్ బంకు సమీపంలో ఉన్న బాబా వారి ఆలయం వద్ద మంగళవారం ఆలయ అర్చకులు వేదాంతం రామకృష్ణమాచార్యులు మంత్రోచ్ఛరణతో దంత వైద్యులు డాక్టర్ చిటికెన వీరనాగమోహన్, వీరకళ్యాణి దంపతులు సహస్ర గులాబీ అర్చన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి సాయి భక్తులు కృష్ణశాస్త్రి బృందంచే భజన కార్యక్రమాలు జరిగాయి. మధ్యాహ్న హారతి అనంతరం బాబా ఆలయ వద్ద చౌదరి రాంబాబు కుమారుడు చౌదరి శ్రీనివాస్ దుర్గ దంపతులు, అదేవిధంగా లంక అప్పారావు పద్మావతి దంపతులచే విశేష అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఓం శ్రీ సాయిరాం ఆధ్యాత్మిక చైతన్య సంఘం ఆధ్వర్యంలో సాయిబాబావారి సమాధి మహోత్సవాలు జరిగాయి. ఈకార్యక్రమంలో తాడి ఆదిరెడ్డి, అల్లు జయశ్రీ, కేతినీడి అశోక్, బెల్లం ప్రసాద్ సిద్ధాంతి, సత్తిబాబు, ఆలయ కమిటీ నాయకులు, సాయి సేవకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. మూడు రోజులు కార్యక్రమాలు ముగిసాయి.



## బడి..గుడి.కంటే ముందు తెరుచుకునేది ఇదే..!

### కళాశాలలు ఊరి చివర..? మద్యం దుకాణాలు ఊరి మధ్యలో..?

### గుడి కైనా కాసింత విరామం ఉంటుంది..?

### మద్యం శాల సెలవే ఉండదా...? ఊరి మధ్యలో వద్దని స్థానికుల గోసా..?



**వి.ఆర్.పురం, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** వి.ఆర్.పురం.గ్రామం నడిబొడ్డున నిలిచేందో "సురపాన శాల(బ్రాందీషాప్) పొద్దున్నే టీ త్రాగటానికి వచ్చేవారు తక్కువేమో గాని ..? మందు తాగడానికి వచ్చే మందుబాబులు మాత్రం ఏ మాత్రం తగ్గరు..?సరే ప్రభుత్వం ఆదాయం కోసం ఆమోదించిన వ్యాపారం..సరే చేస్తే చేసారు.. కానీ ఊరు నడిబొడ్డున స్కూలుకు వెళ్లే వారు కాలేజీ వెళ్లేవారు. గుడి ..దగ్గరే వుంది.. బ్రాందీ షాపు వెనుకే కాలేజి ఉంది..బస్ లు ఆగేది ఇక్కడే కాలేజి కి వెళ్లే ఆడపిల్లలు బస్ ఎక్కేది ఇక్కడే.. అసలు ఆబ్కారీ అధికారులు ఇక్కడ మద్యం షాపు నడపడానికి అనుమతి ఎలా ఇచ్చారో.. అప్పట్లో మద్యం ప్రభుత్వం అమ్మడం తో పెద్దగా ఇబ్బందులు ఉండవని చుట్టూ పక్కన ఉన్న ఇళ్ల గల వారు అనుకున్నారు..కానీ మద్యం అమ్మేది ప్రభుత్వం ఐన తాగేది తాగుబోతులే కదా..? సదరు తాగుబోతులు మందు వేసినా తరువాత ఒకటికి "" వస్తే చుట్టూ పక్కన ఉన్న ఇళ్ల తడికిల పై గోడలపై పోసేసి అడిగితే గొడవలు జరిగేవి.. ఈ కష్టాలు పడలేక చుట్టూ ఉన్న గ్రామస్తులు మూడు రోజుల క్రితం పి.ఓ.గారిని కలసి ఒక వినతిపత్రం అందజేశారు.. తమకు ఈ దరిద్రాన్ని వూరికి దూరంగా ఉండేటట్లు చూడలనికోరారు..అందులో భాగంగా ఆబ్కారీ అధికారులకు ఒక వినతిపత్రాన్ని ఇచ్చారు.. కొత్త గా బాధ్యతలు తీసుకున్న యం. ఆర్.ఓ. సరస్వతి గారి కి కూడా తమ కష్ట న్నీ విన్నవించారు.. ఈ విషయం పై తగిన చర్యలు తీసుకుంటామని ఆమె బాధిత గ్రామస్తులకు హమీ ఇచ్చారు..

## సోము వీర్రాజుకు శుభాకాంక్షలు తెలిపిన వీరన్న చౌదరి

**కోరుకొండ, అక్టోబరు 15 (ఆంధ్రపత్రిక):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ సోము వీర్రాజుకు భారతీయ జనతా పార్టీ రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. రూప నగర్ నందు ఆయన కార్యాలయంలో సోము వీర్రాజును వీరన్నచౌదరి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో ఉన్నారు.



# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం



**అద్దంకి అక్టోబరు 15(ఆంధ్ర పత్రిక)** రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలోభారత రత్న మాజీ రాష్ట్రపతి మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాం గారి 93 వ జయంతి పాత దర్శి రోడ్డు లోని గిరిజన కాలనీలో ఘనంగా జరిగినది ఈ సందర్భంగా కలాం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిననంతరం వక్తలు మాట్లాడుతూ కలాంగారు పేపర్ బాయ్ నుండి ప్రెసిడెంట్ స్థాయికి ఎదిగారని కలలు కనండి సాకారం చేసుకోండి అని సాటి చెప్పిన వ్యక్తని రాష్ట్రపతి స్థాయికెదిగికూడా తనకంటూ ఏమీ సంపాదించుకోకుండా నీతి నిజాయితీలే ఆస్తులుగా మిగుల్చుకున్న మహోన్నతవ్యక్తని అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని మీ బిడ్డలని కూడా బాగా చదివించుకోవాలని విద్య ద్వారానే పేదరికం పోతుంది అని పేర్కొన్నారుఈ సందర్భంగా అక్కడి గిరిజన పేదలకు కోటేశ్వరరావు సౌజన్యముతో ఉలెన్ దుప్పట్లు బిస్కట్స్ పంపిణీ కార్యక్రమం జరిగినదిఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, మలాది శ్రీనివాసరావు షేక్ మహమ్మద్ రఫీ డాక్టర్ ఉబ్బా దేవపాలన విద్వాన్ జ్యోతిచంద్రమౌళి లేవి ప్రసాద్ సందిరెడ్డి శ్రీనివాసరావు కోటేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**అద్దంకి అక్టోబరు 15(ఆంధ్ర పత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా మంగళవారం మైలవరం వెంపరాల చక్రాయపాలెం గ్రామపంచాయతీలో నందు వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు ఎంపీడీవో సింగయ్య తెలిపారు వారు మాట్లాడుతూ పల్లె పండగ గ్రామాల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేశారన్నారు ఏపీవో గాయత్రి మాట్లాడుతూ మైలవరం గ్రామంలో సిసి రోడ్లు వెంపరాల గ్రామంలో సిసి రోడ్లు గోకులం చక్రాయపాలెం గ్రామం నందు సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసామని తెలిపారు ఈ అభివృద్ధి పనులను సంక్రాంతి లోపే పూర్తి చేయాలని అధికారులకు తెలియజేశారు ఉపాధి హామీ పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య ఏపీఓ గాయత్రి పంచాయతీ రాజ్ ఏ ఈ వెంకటేశ్వర్లు సచివాలయ సిబ్బంది ఉపాధి హామీ పథకం సిబ్బంది చక్రాయపాలెం గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు విఆర్ఓ జ్యోతిరావు గ్రామ నాయకులు రాయడు నరేంద్ర రాజశేఖర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా అభివృద్ధి పనులు

## మక్కెనవారిపాలెం సర్పంచ్



**సంతమాగులూరు అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక)** మండలంలోని మక్కెన వారి పాలెం గ్రామంలో అభివృద్ధి పనులను శరవేగంగా చేయిస్తున్నారు.గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని మక్కెన వారి పాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సమస్యలపై సర్పంచ్ దారా సుజాత దృష్టి సారించారు. గతంలో పెండింగు ఉన్నటువంటి రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కల తొలగింపు మూడు లక్షల రూపాయలతో పైపులైను నిర్మాణం గ్రామంలో బ్లీచింగ్ చల్లించడం వంటి కార్యక్రమం లతో పనులు వేగవంతంగా చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి నాగార్జున, సర్పంచ్ పర్యవేక్షణలో పనులు గత నెల నుంచి మొదలుపెట్టారు. మొన్నటివరకు అభివృద్ధికి నోచుకోని గ్రామంలో ఇప్పుడు పనులు వేగావంతంగా చేపట్టడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని కూటమి నాయకులు సహకారంతో ఈ పనులు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ తెలియజేశారు. ఈ పైపులు ఏర్పాటు చేయడం వల్ల గ్రామంలో మంచినీటి సమస్య పూర్తిగా తొలగిపోతుందని అన్నారు. గ్రామంలో విష జ్వరాలకు లోను కాకుండా, దోమలు బెడద లేకుండా రెండు రోజులకు ఒకసారి బ్లీచింగ్ చల్లిస్తున్నామన్నారు.

# నేటి యువతరానికి అబ్దుల్ కలాం



**బద్వేలు అక్టోబర్15 (ఆంధ్రపత్రిక):** అంకితభావం ఆదర్శం నేటి తరానికి ప్రేరణగా నిలిచిన డాక్టర్ పిజే అబ్దుల్ కలాం 93వ జయంతి కార్యక్రమం కడప జిల్లా బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం

అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నత శిఖరాలను అధిరోహించిన మహనీయుడు డాక్టర్ పిజే.అబ్దుల్ కలాం అని ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు ఆయన రాష్ట్రపతిగా పనిచేసి భారతరత్న అవార్డు గ్రహీతగా పొందిన మహనీయుడన్నారు.ఆయనను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఆయన పట్టుదల క్రమశిక్షణ జ్ఞాన విజ్ఞానంతో ఇంజనీరుగా శాస్త్రవేత్తగా పనిచేసిన ఆయన సేవలు దేశానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు.ఆయన జయంతి కార్యక్రమం మనం జరుపుకోవడం ఆనందంగా ఉందని అటువంటి మహనీయుల జయంతి ఉత్సవాలు జరుపుకొనుట మన కర్తవ్యం మన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య కోశాధికారి గంగన్న ఆర్గనైజింగ్ కార్యదర్శి ముల్లపాటి పిచ్చయ్య ఉపాధ్యక్షులు ఏ.లక్ష్మిరెడ్డి శ్రీరాములు,సుబ్బరాయుడు ఇస్మాయిల్ గ్రేసియస్ మహబూబ్ బాషా తదితరు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

# బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించం

## సి.పి.ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ హెచ్చరిక



**మైదుకూరు, అక్టోబరు 15(ఆంధ్ర పత్రిక)** పుణ్యక్షేత్ర మైన బ్రహ్మంగారిమఠంలో విచ్చలవిడిగా బెల్టు షాపులు నిర్వహిస్తే సహించబోమని సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ పేర్కొన్నారు అనంతరం బ్రహ్మంగారిమఠం మండలంలోని సుందరయ్య భవనంలో సి.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి.శివకుమార్ మండల కార్యదర్శి గోవిందస్వామిల తో కలిసి విలేకరులతో మాట్లాడుతూ మద్యపానం నిషేధించాల్సిన ప్రభుత్వాలు, మద్యం ఆదాయంతోనే ప్రభుత్వాలు నడపాల్సిన పరిస్థితికి రావడం అనేది చాలా సిగ్గుచేటని గత వై.సి.పి ప్రభుత్వం మద్యాన్ని నిషేదిస్తామని చెప్పి ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేపట్టిందని ప్రభుత్వ ఉపాధ్యాయులను మద్యం అమ్మకాల దగ్గర కాపలా పెట్టిందని వారు దుయ్యబట్టారు. నాసిరకం మద్య%శీ%తో ప్రజల ఆరోగ్యాలతో చలగాట మాడిందని వారు ఆరోపించారు. ప్రస్తుతం కూటమీ ప్రభుత్వం లాటరీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు మద్యం అమ్మకాలను అప్ప చెప్పుతుందని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి మద్యం అమ్మకాలు వెళ్లడంతో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహించే అవకాశం ఉందని గత ప్రభుత్వంలో మండలానికి ఒక్క షాప్ మాత్రమే అనుమతి ఉండేదని ప్రస్తుతం రెండు షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని దీనిని అదనుగా తీసుకొని మండలంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించబోమని వారు పేర్కొన్నారు. పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠానికి వివిధ రాష్ట్రల నుండి పెద్ద ఎత్తున భక్తులు యాత్రికులు వస్తుంటారని బ్రహ్మంగారిమఠంలోని ఐదు రోడ్ల కూడలిలో మద్యం బాబులు చేస్తున్న హంగామా అంతా ఇంతా కాదని దీనివల్ల యాత్రికులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమని పుణ్యక్షేత్రంలో విచ్చలవిడి బెల్ట్ షాపుల కారణంగా మఠం పవిత్రతను కోల్పోతుందని మద్యం దుకాణాలను చేజిక్కించుకున్న యజమానులు మఠం పవిత్రతను దృష్టిలో పెట్టకొని బ్రహ్మంగారిమఠంలో బెల్ట్ షాపుల అమ్మకాలకు అవకాశం ఇవ్వకూడదని వారు విజ్ఞప్తి చేశారు. అలా కాకుండా ఆదాయం కోసం బెల్టు షాపులను ప్రోత్సహించే ప్రయత్నం చేస్తే ప్రజలతో కలిసి అడ్డుకుంటామని వారు తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఎం మండల కార్యదర్శి గోవిందస్వామి మండల కమిటీ సభ్యులు గండి.సునీల్ కుమార్. మండల నాయకులు రాహుల్, భాస్కర్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

# ఎ.ఎస్.ఐ కుటుంబానికి రూ 2 లక్షల ఆర్థిక సాయం అందచేసిన

## అదనపు ఎస్.పి (పరిపాలన) శ్రీ కె.ప్రకాష్ బాబు అండగా ఉంటామని భరోసా



**కడప అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):** బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎ.ఎస్.ఐ ఆర్.అన్వర్ కుటుంబానికి జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబురూ. 2.5 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందచేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎ.ఎస్.ఐ ఆర్.అన్వర్ సతీమణి బీబీజాన్ కు అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్ బాబు అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ వితరణ నిధి నుండి దీనిని అందచేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ దివంగత ఎ.ఎస్.ఐ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. పిల్లల చదువులకు, కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు.కార్యక్రమంలో డి.పి.ఓ ఏ.ఓ ఎన్.జ్యోతి, బి.సెక్షన్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# అవినీతి ఆర్‌జేడిపై చర్యలు తీసుకోవాలి

## జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్

కడప అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక): ఇంటర్మీడియట్ ఆర్ జే డి పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్ జే డి ని నియమించాలని డిమాండ్ చేస్తూ కడప ఇంటర్మీడియట్ ఆర్ జే డి ఆఫీసు ఎదుట ఏ ఐ ఎస్ బి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాయలసీమ జోన్ 4 ఇంటర్మీడియట్ ఆర్.జే.డి పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ముఖ్యంగా జిల్లాలో ఇంటర్మీడి యట్ కళాశాలల్లో పనిచేస్తున్న లైబ్రరీ, టైపిస్ట్, కాంట్రాక్టు లెక్చరర్స్ బదిలీలలో నిబంధనలు పాటించ కుండా అనేక



అక్రమాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు ఆర్.జే.డి రవి గతంలో ఆర్.ఐ.ఓ గా, డి వి ఈ ఓ గా పని చేసిన సమయంలో కూడా అనేక అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. జిల్లాలో అన్ని పదవుల్లో పనిచేసి ఇంటర్మీడియట్ వ్యవస్థను శాశిస్తూ అధికారులను మ్యానేజ్ చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

జిల్లాలో అవినీతికి కేరాఫ్ అడ్రెస్స్ గా ఆర్.జే.డి నిలిచారని మండిపడ్డారు ఆయన అవినీతి గురించి జిల్లాలో ఏ ప్రయివేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని అడిగిన కథలు కథలుగా చెబుతారని ఎద్దేవా చేశారు ప్రతి సంవత్సరం ఇంటర్మి డియట్ పరీక్ష ఫలితాలలో జిల్లా చివరి స్థానంలో వస్తుందని జిల్లాలో అక్రమ వసూళ్లపై ఉన్న శ్రద్ధ మెరుగైన ఫలితాలు సాధించడం పై లేదని ధ్వజమెత్తారు ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఆర్.జే.డి అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జే.డి ని నియమించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చెప్పడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నగర అధ్యక్షులు అజ్మతుల్లా, నగర నాయకులు చరణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

# పర్యాటక రంగంపై బాలగొండకు మరింత బాధ్యత పెరిగింది

## జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి డా. వల్లూరు బ్రహ్మయ్య



**కడప అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):**ఎక్స లెన్స్ అవార్డు పర్యాటక రంగానికి ప్రతీకని చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్‌కు రాష్ట్ర పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు లభించడం జిల్లా ప్రతిష్టను పెంచి నట్లయిందని జిల్లా ఎస్సీ కార్పొ రేషన్ ఈడి డా"వల్లూరు బ్రహ్మయ్య అన్నారు.గంగాధర్‌కు అవార్డు లభించిన సందర్భంగా మంగళవారం శిల్పకారుడు గొల్లపల్లి జయన్న ఆధ్వర్యంలో లలిత కళాభిరామ పింఛము సంస్థ ఆయనను ఘనంగా సత్కరించింది.ఈ సందర్భంగా డా"వల్లూరు బ్రహ్మయ్య మాట్లాడుతూ గంగాధర్ చరిత్ర అధ్యాపకుడు మాత్రమే కాదని చారిత్రక అంశాలపై లోతైన పట్టుదల వ్యక్తి అని ముఖ్యంగా రాయలసీమ పర్యాటకంపై పట్టుగల వ్యక్తి అని అన్నారు.ఆ ఆసక్తి ఆయన్ను అవార్డు సాధించగలిగేలా చేసిందన్నారు ప్రొద్దుటూరు జిఎస్టి అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగో పాలరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ టూరిజం అభివృద్ధి కోసం కడప నగరంలోని రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి లాంటి సంస్థలకు లలిత కళాభిరామ పింఛము తదితర సంస్థలు తోడుగా నిలుస్తున్నాయని అందుకే ఈ ప్రాంతంలో పర్యాటకంపై ఎక్కువ అవార్డులు వస్తున్నాయని అభిప్రాయపడ్డారు. జానమద్ది సాహితీ పీఠం మేనేజింగ్ ట్రస్టీ జానమద్ది విజయభాస్కర్ మాట్లాడుతూ మన జిల్లాలో రాయలసీమ టూరిజం అభివృద్ధికి చేస్తున్న కృషికి మరిన్ని అవార్డులు ఇచ్చినా సరిపోవని అభిప్రా యపడ్డారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య పూర్వ అధ్యక్షులు లయన్ పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ అవార్డు గ్రహీతను ప్రోత్స హించేందుకు మన జిల్లా కళాకారులు జయన్న హైదరాబాద్ నుంచి తన బృందంతో రావడం అభినందనీయమన్నారు.గొల్లపల్లి జయన్న మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధికి తనకు కూడా అవకాశం ఇస్తున్నందులకు రాయలసీమ సంస్థకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. రాయలసీమ టూరిజం సంస్థ ప్యాట్రన్ పద్మప్రియ చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రాయలసీమ సంస్థకు పర్యాటక అవార్డు లభిస్తుండడం సంస్థకు గర్వకారణంగా భావిస్తున్నా మన్నారు. అనంతరం శిల్పకారుడు జయన్న, మంజుల దంపతులు అవార్డు గ్రహీత బాలగొండ గంగాధర్‌ను ఘనంగా సత్కరించారు. గంగాధర్ తన స్పందనను తెలుపుతూ పర్యాటక పితామహులు సిద్దవటం సీతారామయ్య స్ఫూర్తితో తాను ఈ రంగంలోకి వచ్చానని తన అవార్డుతో జిల్లా పర్యాటక రంగానికి మంచి భవిష్యత్ ఉన్నట్లు భావిస్తున్నామన్నా^.ఈ కార్యక్ర మంలో వెంకటరమణ, గొబ్బూరి కోటేశ్వరరావు, నసీబ్, శంకర రెడ్డి, రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల దోపిడీని అరికట్టాలి డివైఎఫ్ఐ



**బద్వేలు,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):** ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకొంటున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు.మంగళవారం నాడు బద్వేలు కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ముడియం చిన్ని మాట్లాడుతూ దసరా పండుగ సీజన్ లో ప్రజల అవసరాలను అవకాశంగా తీసుకొని జిల్లాలో ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు ప్రజల వద్ద నుండి అధిక రీతిలో ధరలు చార్జీలు వసూలు చేస్తున్నారు అన్నారు.పండుగ పూట రావాలన్న తిరిగి వెళ్ళాలన్న ప్రజల భయపడే రీతిలో ట్రావెల్స్ యజమానులు చార్జీలు వసూలు చేస్తున్నారు అన్నారు.విజయవాడ, హైదారాబాద్ వంటి ప్రాంతాలకు 3000 రూపాయలు నుండి 5000 వరకు చార్జీలు వసూలు చేస్తున్నారు.ఏదేచ్ఛగా పబ్లిక్ గా ఆన్లైన్ లోనే అధిక మొత్తంలో ధరలు చూపిస్తున్న రవాణాశాఖ అధికారులు పట్టించుకోలేదు అంటే ఏ స్థాయిలో నిర్లక్ష్యంగా వున్నారో అర్థం అవుతుందన్నారు.రవాణా శాఖ అధికారుల నిర్లక్ష్యం తోనే ఇదంతా జరుగుతుంది అన్నారు.లేదంటే మామూళ్ల మత్తులో జోగున్నారా అని అనుమానం వ్యక్తం అవుతుంది అన్నారు.అధికారులు ఇప్పటికైనా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి ఇటువంటి ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యాలు పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో డివైఎఫ్ఐ గా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్ ఎస్.కె. ఆదిల్ మహిళా కన్వీనర్ కో కన్వీనర్ నాగలక్ష్మి ఫాతిమా ఉపాధ్యక్షులు యువరాజ్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు

# చేతుల శుభ్రతతో వ్యాధులు దూరం



**ఖాజీపేట అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక):** మండల కేంద్రమైన ఖాజీపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సార్డ్స్ గ్రామాలయ ఆధ్వర్యంలో "డేటాల్ బనేగా స్వస్త్ ఇండియా "ప్రాజెక్ట్ లో భాగంగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే) సందర్భంగా విద్యార్థినులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి 2 సత్య నాగరాజు హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధికారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చని తినడానికి ముందు, బాత్‌రూమ్‌కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ఎంతో మంచిదని విద్యార్థినులకు ఆయన సూచించారు అందులో భాగంగానే ప్రతి సంవత్సరం అక్టోబర్ 15వ తారీకు న అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాష్ డే)గా పాటిస్తున్నారన్నారు చేతులు పరిశుభ్రత లేకపోవడం వల్ల ప్రతీ సంవత్సరం అతిసార, శ్వాస కోస సంబంధింత వ్యాధులతో పిల్లలు అధిక సంఖ్యలో మరణిస్తున్న నేపథ్యంలో 2008 వ సంవత్సరంలో ఐక్యరాజ్య సమితి అక్టోబర్ 15న వరల్డ్ హ్యాండ్ వాష్‌డేగా ప్రకటించిందని వారు పేర్కొన్నారు అనంతరం గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అతిథులు చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సత్య సుజాతమ్మ ఉమాదేవి అంజనా దేవి డి.బి.ఎస్.ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణువర్ధన్ ఉపాధ్యాయురాలు అంజనా దేవి వాలంటీర్ ఉపేంద్ర విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాకోడళ్లపై అత్యాచారానికి ఒడిగట్టిన కిరాతకులు అరెస్టు

**-స్పెషల్ కోర్టు ద్వారా నిందితులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తాం**

**-ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు చేపడుతాం**

**-విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ రత్న....**

**హిందూపురం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక)** చిలమత్తూరు మండలం నల్ల బొమ్మానపల్లి సమీపంలోని నిర్మాణంలో ఉన్న పేపర్ మిల్లులో వాచ్ మెన్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి అతని భార్య, కోడలిపై సామూహిక అత్యాచారానికి ఒడిగట్టిన సంఘటనలో 48 గంటల లోపే నిందితులను అరెస్టు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మంత్రి,డిజిపి ఆదేశాలతో ఈ కేసును జిల్లా ఎస్పీ రత్న చాలెంజిగా తీసుకొని స్వయంగా రంగంలోకి దిగారు. ఆధారాలు సేకరించడంతో పాటు సిసి ఫుటేజ్ ద్వారా నిందితుల ముఖచిత్రాలను గుర్తించి 4 ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి నలదిక్కుల గాలింపు చర్యలు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో అత్యాచారానికి ఒడిగట్టిన నిందితుల జాడ తెలుసుకొని 48 గంటలలోపే నిందితులను అరెస్టు చేసి ఈ సంచలన కేసుకు తెరదింపారు. ఈ సందర్భంగా మంగళవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో డి.ఎస్.పి కె.వి మహేష్, సీఐలతో కలిసి ఎస్పీ రత్న విలేకరుల సమావేశంఏర్పాటుచేసి వివరాలు వెల్లడించారు. ఎస్పి రత్న మాట్లాడుతూ చిలమత్తూరు మండలం నల్లబొమ్మి నపల్లె గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న పేపర్ మిల్లులో ఓ కుటుంబం వాచ్మెన్ పనులు చేసుకుంటూ కుటుంబ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పట్టణానికి చెందిన పాత నేరస్తులు ముందుగానే ప్రణాళిక సిద్ధం చేసుకుని ఈనెల 12న రాత్రి వేళలో బొమ్మినపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఓ కుటుంబ సభ్యులపై దాడి చేసి ఇంటిలో ఉన్న రూ. 5 వేల రూపాయల నగదు దోచుకుని ఇద్దరు మహిళలను( అత్త కోడలు) అత్యాచారం చేసి పరారైనట్లు తెలిపారు. ఈ సంఘటన పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,హోం మంత్రి వంగలపూడి అనిత, డిజిపి ప్రత్యేక శ్రద్ధ కనబరిచి కేసు తొందరగా చేదించాలని తమకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని ఎస్పీ తెలిపారు. వెంటనే నిందితుల కోసం ప్రత్యేక పోలీస్ బలగాలు ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రధానంగా బాధితుల ఇచ్చిన సమాచారంతో పాటు సిసి కెమెరా ఫుటేజ్ తో నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో ప్రధాన నిందితుడు నాగేంద్ర ఇతను పాత నేరస్థుడని ఇతని ఆధ్వర్యంలోనే ఇలాంటి సంఘటన చోటు చేసుకుందన్నారు. 6 మంది నిందితులు ఇలాంటి దుర్ఘటనకు పాల్పడ్డారని ప్రస్తుతం 5 మందిని అరెస్ట్ చేసామని మరోచాకలి సీనా అనే వ్యక్తి పరారీలో ఉన్నాడన్నారు. నిందితుల్లో ముగ్గురు బాల నేరస్తులు ఉన్నారని వీరిని జిల్లా చైల్డ్ హోమ్ కు తరలించడం జరుగుతుందన్నారు. మిగిలిన వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. నిందితులను పట్టుకోవడానికి శ్రమించిన పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందిస్తూ కొంతమంది పోలీసులకు నగదు రివార్డ్ అందజేశారు.

## బందరు నియోజకవర్గంలో దశలవారీగా అన్ని రోడ్లు, డ్రైన్లు

# అభివృద్ధి చేస్తాం

### రాష్ట్ర గనులు మైనింగ్ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** బందరు నియోజకవర్గంలో 30 కోట్లతో దశలవారీగా అన్ని రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. బందరు మండలం తాళ్లపాలెం పంచాయతీ తాళ్లపాలెం బీచ్ వద్ద మంగళవారం మంత్రి ఉపాధి హామీ పథకం కింద 38 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ నిధులతో సిసి అప్రోచ్ రోడ్డు (రింగ్ రోడ్డు) నిర్మాణానికి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రివర్యులు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద రాష్ట్రంలో 4500 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడానికి శ్రీకారం చుట్టారన్నారు. గత ఆగస్టు నెల 23వ తేదీ రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించిన సందర్భంలో ఆయా గ్రామపంచాయతీలలో అవసరమైన పనులు గుర్తించినట్లు తెలిపారు. ఈ పనులను ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జిల్లాలో కంకిపాడులో ప్రారంభించారని అన్నారు. ఈ పనులన్నీ వచ్చే సంక్రాంతిలోగా పూర్తి చేయాలని లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గ పరిధిలో 30 కోట్లతో అన్ని రోడ్లు, డ్రైన్లు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి కుళాయి, డ్రైను, రోడ్డు కనెక్టివిటీ ఏర్పాటు చేయడమే తమ లక్ష్యం అన్నారు.తాళ్లపాలెం బీచ్ వద్ద గతంలో ప్రారంభించిన రోడ్లు అసంపూర్తిగా వదిలేశారని, దీనిని ఇప్పుడు 500 మీటర్లు పొడవు, మూడున్నర మీటర్లు వెడల్పుతో సీసీ రోడ్డుగా సెంటర్ డివైడర్ తో నిర్మిస్తున్నట్లు తెలిపారు. గతంలో మూడున్నర కోట్లతో బీచ్ వద్ద మెరక పనులు చేసిన విషయం మంత్రి గుర్తు చేశారు. గత ఐదేళ్లుగా బీచ్ ను ఎలాంటి అభివృద్ధి లేకుండా మూసివేసారని అన్నారు. తిరిగి బీచ్ లో మౌలిక వసతులు అభివృద్ధి చేసి, ఉపాధి, ఆదాయ వనరులు లభించేలా అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామన్నారు. స్థానిక నాయకులు బండి రామకృష్ణ మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా బీచ్ వద్ద రాబోయే ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా డబుల్ రోడ్డు గా వేయడానికి మంగళవారం మంత్రి శంకుస్థాపన చేశారని తెలిపారు. ప్రజలు శ్రమదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మాజీ ఎంపీపీ కాగిత వెంకటేశ్వరరావు, కుంచె నాని, తలారి సోమశేఖర్, లంకే శేషగిరి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## పల్లెపండగ కార్యక్రమంలో

# ప్రధాని ఫోటో మిస్

### అధికారుల తీరుపై పవన్ మండిపాటు



**అమరావతి, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** కేంద్ర నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించిన సైన్ బోర్డులు, ఫ్లెక్సీలు, హోర్డింగ్ లలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వాల్ పెయింట్లపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయని విషయం ఉప ముఖ్యమంత్రి ఖజీలిజీని ఐజీ÷రీజీని దృష్టికి వచ్చింది. ఫ్లలె పండుగ వారోత్సవాలకు సంబంధించిన ప్రతి ఫ్లెక్సీ, వాల్ పెయింట్, సిటిజన్ నాలెడ్జ్ బోర్డులపైన కచ్చితంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్ శాఖ లోగో, ఉపాధి హావిరీ పథకం లోగో ఉండేలా చూడగలరు. ఖచ్చితంగా పంచాయతీరాజ్, గ్రావిరీణాభివృద్ధి, గ్రావిరీణ నీటి సరఫరా శాఖ కార్యక్రమాల్లో ఈ ప్రోటోకాల్ పాటించాలి. అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం ఈ విషయంలో పర్యవేక్షణ చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు' అంటూ స్వయంగా పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్ రెడీ చేసేటప్పుడు అధికారులు ఒకటికి నాలుగైదు సార్లు చెక్ చేసుకుంటూ ఉంటారు. యాడ్ రెడీ అయ్యాక సంబంధిత శాఖ కవిరీషనర్ లేదా డ్కెరెక్టర్ ఓకే చేశాక మాత్రమే దాన్ని రిలీజ్ చేస్తారు. అలాంటిది ఇంత ముఖ్యమైన హోర్డింగ్స్ రిలీజ్ చేసేటప్పుడు ఏకంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టకపోవడం అనేది పెద్ద విషయమే. ఇది పొరపాటుగా జరిగిందా లేక ఉద్దేశపూర్వకంగానే మోదీ ఫోటో లేపేసారా అనేది తెలియాల్సి ఉంది. పొరబాటున జరిగిన విషయమైతే పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

## వర్షాలపై అధికారులతో డోలా సమీక్ష

**ఒంగోలు, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ప్రకాశం జిల్లాలో కురుస్తున్న వర్షాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ అన్సా రియాతో, అధికారులతో సవిరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యపాన నిషేధంపై మాట తప్పి నాసిరకం మద్యంతో గత ముఖ్యమంత్రి జగన్ ప్రజల ప్రాణాలు తీశారు. జె బ్రాండ్ మద్యం తాగి గత 5 ఏళ్ళలో 20 - 40 ఏళ్ల వయసున్న వేలాది మంది చనిపోయారు, ఈ పాపం జగన్ దే. నాసిరకం మద్యం తాగి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో వారం రోజుల వ్యవధిలో 20 మందికి పైగా చనిపోయారు. మద్యం మాఫియాతో పేదల ఒళ్లు, ఇల్లు గుల్ల చేసి జగన్ రెడ్డి, వైసీపీ నేతలు కోట్లు కొల్లగొట్టారు. మా ప్రభుత్వానికి ఆదాయం కంటే ప్రజల ఆరోగ్యమే ముఖ్యం, తక్కువ ధరకే నాణ్యమైన మద్యం అందిస్తాం అని మంత్రి అన్నారు.




# ఘనంగా అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు

- విశాఖపట్నంలోని ఏఎంటీజెడ్ ప్రాంగణంలో 'నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్'
- ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి జయంత్ చౌధరి
- మంత్రి సమక్షంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి వేడుకలు



**విశాఖపట్నం, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాభివృద్ధి లోటును తక్షణం భర్తీ చేయడానికి, కేంద్ర నైపుణ్యాభివృద్ధి - వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత), కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌధరి విశాఖపట్నంలోని 'ఆంధ్ర మెడికల్ టెక్ జోన్' (ఏఎంటీజెడ్) ప్రాంగణంలో కొత్త 'నేషనల్ స్కిల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్' (ఎన్ఎస్‌టీఐ) ఎక్స్‌టెన్షన్ సెంటర్‌ను ఈ రోజు ప్రారంభించారు. అభ్యర్థులతోనూ మంత్రి ముఖాముఖి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేందుకు, ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చూపుతున్న నిబద్ధతకు ఈ చొరవ నిదర్శనమని చెప్పారు.'ఎక్స్‌టెన్షన్ సెంటర్ (క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్ ట్రైనింగ్ స్కీమ్' (సీఐటీఎస్) కింద, ఈ ఎక్స్‌టెన్షన్ సెంటర్ 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్‌లో (సీఎస్ఏ) శిక్షణను అందిస్తుందని జయంత్ చౌధరి వెల్లడించారు. 'డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్' (డీజీటీ) అమలు చేస్తున్న 'అడ్వాన్స్‌డ్ ఒకేషనల్ ట్రైనింగ్' పథకం కింద వివిధ కంప్యూటర్ అప్లికేషన్‌లపైనా స్వల్పకాలిక కోర్సులను కూడా ఈ కేంద్రం అందిస్తుంది. నైపుణ్యాభివృద్ధి, స్థానిక శ్రామిక శక్తిని బలోపేతం చేయడంలో ఇది ఒక కీలక అడుగుగా మారుతుంది. ఏఎంటీజెడ్ ప్రాంగణంలో ఉన్న ఎన్ఎస్‌టీఐ ఎక్స్‌టెన్షన్ సెంటర్‌లో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడానికి కంప్యూటర్ ల్యాబ్, ఆధునిక తరగతి గదులు ఉన్నాయి. ఇతర ప్రాంతాల అభ్యర్థులకు ఏఎంటీజెడ్ ఉచితంగా హాస్టల్ సౌకర్యం అందిస్తోంది, విద్యార్థులందరికీ భోజన సౌకర్యం కూడా కల్పిస్తోంది. ఎన్ఎస్‌టీఐ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటులో మద్దతుగా నిలిచినందుకు చౌధరి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి కేంద్రం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "రాష్ట్ర యువతకు మెరుగైన జీవనోపాధి కోసం మెరుగైన అవకాశాలు సృష్టించడంలో ఇది సాయపడుతుంది" అని చెప్పారు. దివంగత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, ఆ మహనీయుడికి చౌధరి నివాళులు అర్పించారు. దేశంలో విజ్ఞానశాస్త్రాన్ని, విద్యను పెంచడంలో డాక్టర్ కలాం అందించిన గొప్ప సహకారాన్ని గుర్తు చేశారు. నైపుణ్యాభివృద్ధి, ఆవిష్కరణల ద్వారా యువతకు సాధికారత కల్పించవచ్చన్న కలాం దూరదృష్టి ప్రయత్నాలను మంత్రి అభినందించారు. ఎన్ఎస్‌టీఐ ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఏర్పాటు ఆర్థిక వృద్ధికి తోడ్పాటు అందించడంతో పాటు ఉపాధిని పెంచడంలో కీలకంగా మారుతుంది. ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఎలాంటి అంతరాయాలు లేకుండా నడిచేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఏఎంటీజెడ్ ఎండీ డా.జితేంద్ర శర్మ చెప్పారు. కేంద్ర నైపుణ్యాభివృద్ధివ్యవస్థాపకత మంత్రిత్వ శాఖలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ ట్రైనింగ్ త్రిషల్‌జిత్ సేథీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ విభజనకు ముందు, అవిభక్త రాష్ట్రంలో మూడు ఎన్ఎస్‌టీఐలు పని చేస్తున్నాయి. అవి - ఎన్ఎస్‌టీఐ విద్యానగర్, ఎన్ఎస్‌టీఐ రామంతాపూర్, ఎన్ఎస్‌టీఐ ఫర్ ఉమెన్. రాష్ట్ర విభజన తర్వాత అవన్నీ తెలంగాణ సొంతమయ్యాయి. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి మౌలిక సదుపాయాల్లో అంతరాయం ఏర్పడింది. ఈ కొత్త ఎక్స్‌టెన్షన్ సెంటర్ ఆ లోటును భర్తీ చేయడానికి ప్రయత్నిస్తుంది.

## కృష్ణమ్మ ఒడ్డున కనువిందు చేసేలా..

# డ్రోన్ షో

### - రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి ఏర్పాట్లపై కలెక్టర్ సృజన కసరత్తు



**విజయవాడ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఈ నెల 22వ తేదీన కృష్ణానది తీరంలో నిర్వహించే భారీస్థాయి డ్రోన్‌షోకు చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.. వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22, 23 తేదీల్లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమరావతి డ్రోన్ సమ్మిట్-2024ను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఈ నెల 22వ తేదీ సాయంత్రం కృష్ణమ్మ ఒడ్డున డ్రోన్‌షోతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటికి చేయాల్సిన ఏర్పాట్లపై రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి కలెక్టర్ సృజన మంగళవారం పున్నమి ఘాట్ బబ్బూరి గ్రౌండ్స్‌ను సందర్శించారు. కార్యక్రమానికి గౌరవ ముఖ్యమంత్రితో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు తదితరులు హాజరుకానున్న నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. డ్రోన్ షో, లేజర్ లైట్ అండ్ సౌండ్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదించేలా వీఐపీ గ్యాలరీ, పబ్లిక్ గ్యాలరీ.. ఇలా వివిధ గ్యాలరీల ఏర్పాట్లపై అధికారులకు సూచనలిచ్చారు. డ్రోన్ సదస్సు వేదిక అయిన మంగళగిరి సీకే కన్వెన్షన్ నుంచి బబ్బూరి గ్రౌండ్‌కు డెలిగేట్స్‌ను తీసుకురావడం, వాహనాల పార్కింగ్, వివిధ వేదికల ఏర్పాటు తదితరాలపై చర్చించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌతమి శాలి తదితరులు పాల్గొన్నారు.

## బంగాళాఖాతంలో మరో 24 గంటల్లో

# వాయుగుండం

### విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా

### దక్షిణ మధ్య బంగాళాఖాతంలో మరింత బలపడిన అల్పపీడనం

**విజయవాడ, అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తుందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా తెలిపారు. దీని ప్రభావంతో ఏపీలో రానున్న మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నామన్నారు. దక్షిణ మధ్య బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం నేడు మరింత బలపడిందని వాతావరణ శాఖ వెల్లడించిందని, ఇది రాగల 24 గంటల్లో మరింత బలపడి వాయుగుండంగా మారుతుందని పేర్కొన్నారు. పశ్చిమ వాయవ్య దిశగా పయనించి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని ఐఎండీ అమరావతి విభాగం వివరించిందని సిసోడియా వివరించారు. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు ఈ వాయుగుండం పయనిస్తుందని, అదే సమయంలో ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వెల్లడించారు. ఏపీలో నేటి నుంచి మూడ్రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, మరోవైపు నైరుతి రుతుపవనాలు మంగళవారంతో దేశం నుంచి పూర్తిగా ఉపసంహరించుకున్నాయన్నారు. ఈశాన్య రుతుపవనాల వర్షపాతం ప్రారంభమైందని విపత్తుల నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా వెల్లడించారు. మరోవైపు మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనితకు సిసోడియా పరిస్థితిని వివరించారు. సిసోడియా అనుక్షణం పరిస్థితిని పర్యవేక్షిస్తూ జిల్లా కలెక్టర్స్ కు అవసరమైన ఆదేశాలు ఇస్తూ వస్తున్నారు.

## వైభవంగా

# సిరిమానోత్సవం

### భారీగా తరలివచ్చిన భక్త జనం



**విజయనగరం,అక్టోబర్ 15 (ఆంధ్రపత్రిక) :** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉత్తరాంధ్రలోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో విజయనగరం జనసంద్రంగా మారింది. అమ్మవారి ప్రతిరూపంగా పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమాను అధిరోహించారు. అంజలి రథం, తెల్లటి ఏనుగు రథం, పాలధార, జాలరివల ముందు నడవగా ప్రధాన ఆలయం నుంచి విజయనగరం గజపతుల కోట వరకు సిరిమాను ఊరేగింపు కన్నుల పండువగా సాగుతోంది. జ్కె పైడిమాంబ.. జ్కెజ్కె పైడిమాంబ అంటూ.. సిరిమానుపై అరటిపండ్లు విసురుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తమ ఆడుపడుచు ఉత్సవాన్ని గజపతుల కుటుంబీకులు విజ యనగరం కోట నుంచి వీక్షించారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, ఎంపీ అప్పల నాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, జిల్లా కలెక్టర్ అంబే ద్కర్ తదితరులు కోటపై ఆశీనుల్కె అమ్మవారి సిరిమనోత్సవాన్ని తిలకించారు. ఉత్సవాలకు దాదాపు అయిదు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్టు అంచనా. ప్రభుత్వం రాష్ట్ర పండగగా ప్రకటించిన నేపథ్యంలో రూ.1.30 కోట్లతో ఏర్పాట్లు చేశారు. 2000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com